విశాలాంధ్ర



ప్రకాశం
బాపట్ల

శుక్రవారం 30 మే 2025 8 పేజీలు

అన్యాక్రాంతమైన భూములను

పేదలకు పంచాలి

మహాసభలో సీపీఐ తీర్మానం

విశాలాంధ్ర - కనిగిరి : అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని భూమి లేని పేదలకు భూములను పంచాలని సీపీఐ తీర్మానం చేయడం జరిగినది. గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో విలేకల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. బుధవారం ఏరువారిపల్లి శాఖలో జరిగిన కనిగిరి మండల 8వ మహాసభలు ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది. కమ్యూనిస్టు పార్టీ గత మూడు సంవత్సరాల కాలంలో చేసిన పోరాటాలు ఉద్యమాలను చర్చించుకుని రానున్న మూడు సంవత్సరాల పాటు పార్టీ నిర్వహించవలసిన పోరాటాలు కర్తవ్యాలను తీర్మానం చేయడం జరిగినది. మహాసభ నూతన మండల సమితిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 27 మందితో మండల సమితి 11 మందితో కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగినది. కార్యవర్గ సభ్యులుగా వై రవీంద్రబాబు, సయ్యద్ యాసిన్, జిపి రామారావు, గుజ్జుల బాలిరెడ్డి పందిటి మోహన్, షేక్ గులాం హుస్సేన్, సయ్యద్ ఖాదర్ మస్తాన్, పుట్టా సుబ్బారావు, అలాగే కార్యవర్గ ఆహ్వానితులుగా సిహెచ్ పవన్ కళ్యాణ్, బుంగి సుబ్రహ్మణ్యం, జయంపు పవిత్ర లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కనిగిరి మండల సిపిఐ కార్యదర్శిగా జిపి రామారావు, సహాయ కార్యదర్శిగా షేక్ గులాం హుస్సేన్ లను మండల కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల సమితి పలు తీర్మానాలను ప్రవేశ పెట్టడం జరిగింది. కనిగిరి పట్టణంలో నీటి తీవ్రత తగ్గించడానికి పట్టణంలో ఉన్న పెద్ద చెరువు నాగుల చెరువులను సమ్మర్ స్టోరేజీలుగా ఏర్పాటు చేయాలని దీనితో పట్టణంలో గ్రౌండ్ వాటర్ పెరగడంతో పాటు నీటి సమస్య కొంతమేరకు తీరుతుందని పట్టణంలో ఇంటింటికి నీటి కులాయి సౌకర్యం కల్పించాలని మండల సమితి ఏకగ్రీవంగా తీర్మానించింది. అదేవిధంగా కనిగిరికి ట్రిబుల్ ఐటీ కాలేజీని తీసుకురావాలని ఒంగోలు నుంచి కనిగిరి ప్రాంతానికి తరలించి మిగతా 2 లో

చివుకుల శేషశాస్త్రి ఆశయాలను

ఆదర్శంగా తీసుకోవాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : కామ్రేడ్ చివకుల శేషశాస్త్రి ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ తెలిపారు. గురువారం శేషశాస్త్రి స్మారక కమిటీ ఆధ్వర్యంలో చివుకుల శేషశాస్త్రి సెంటర్ బాపట్ల కొత్త బస్టాండ్ వద్ద నిర్వహించిన 75వ వర్థంతి సందర్భంగా ఏర్పాటు చేసిన శేషశాస్త్రి స్మారక సభలో ఆయన మాట్లాడారు. సభకు శేషశాస్త్రి స్మారక కమిటీ చైర్మన్ కారుమంచి విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సభలో సింగరకొండ మాట్లాడుతూ జాతీయ కుల మత లింగ బేధం లేకుండా రైతు కూలీ యువజన విద్యార్థి ఉద్యమాలకు ఆయన ప్రాణం పోశారని శాస్త్రి స్ఫూర్తితో నేడు కమ్యూనిస్టులు ఉద్యమించా లన్నారు. శేషశాస్త్రి ఉద్యమ స్ఫూర్తితో నేటి ఉద్యమం నడిపితే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. నేటికీ ఉప్పరపాలెం ప్రాంతంలో శేషశాస్త్రిని ఉద్యమ స్ఫూర్తిని స్మరించు కుంటూ ఉంటారన్నారు. శేష శాస్త్రి భావాలను అలవర్చుకుని నేటి కమ్యూనిస్టు నాయకులు ప్రజా ఉద్యమాలు కొనసాగించాలన్నారు. చివరి వరకు సమాజంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం పోరాటాలు ఉద్యమాలు నడిపి జీవితాన్ని త్యాగం చేశారన్నారు. విప్లవ రచయితల సంఘం రాష్ట్ర నాయకులు సివిఎస్ఆర్ ప్రసాద్ మాట్లాడుతూ కార్మికుల్ని కర్షకుల్ని సంఘటిత పరిచే తరతరాల నుంచి బానిసత్వంలో సతమతమయ్యే వాళ్లకు చైతన్య స్వరూప కలిగించి వారి హక్కులు కోసం పోరాటాల్లో అగ్రగామిగా నిలిచిన చివకుల శేషశాస్త్రి మరణించి 75 ఏళ్ల అయినా ప్రజల్లో ఆయన ఆశయాలకు మరణం లేదని అన్నారు. 75 ఏళ్ల తర్వాత శేషశాస్త్రిని స్మరించుకోవడం అప్పట్లోనే ప్రజలను ప్రజల పక్షాన నిలిచి వారి సమస్యలు పరిష్కారం మిగతా 2 లో

మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను

వెంటనే పరిష్కరించాలి

బత్తుల శామ్యూల్

విశాలాంధ్ర - రేపల్లె : మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు విధులు నిర్వహిస్తూ మృత్యువాతకు గురైతే వారి కుటుంబాలలోని ఒకరికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉద్యోగం కల్పించాలని ఏఐటీయూసీ బాపట్ల జిల్లా కార్యదర్శి బత్తుల శామ్యూల్ డిమాండ్ చేశారు. గురువారం ఉదయం స్థానిక మున్సిపల్ కార్యాలయం లోని ఇంచార్జ్ కమిషనర్ డిఈ మధుసూదన్‌రావుకి మున్సిపల్ కార్మికుల సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60 సంవత్సరాలు పై బడిన ఔట్సోర్సింగ్ మున్సిపల్ కార్మికులను విధుల నుంచి తొలగించినప్పుడు ఆ కుటుంబాలలోని ఒకరికి ఔట్సోర్సింగ్ కింద ఉద్యోగం కల్పించాలని, రాష్ట్ర జనాభా పెరుగుదల కారణంగా ఆయా మున్సిపాలిటీల్లో మున్సిపల్ కార్మికులను పెంచు కోవటానికి మున్సిపల్ అధికారులకు అధికారాలు ఇవ్వా లన్నారు. కార్మికుల కొరతతో కార్మికులపై పని భారం పెరుగుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్మికులకు ప్రతినెల ఇవ్వవలసిన కొబ్బరి నూనె,సబ్బులు,చెప్పులు,చేతి గ్లౌజులు,యూనిఫారాలు తదితరాలు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు. ఇంక్రిమెంట్లు,బ్యాంకు రుణాలు, ఇప్పించేలా మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అనంతరం రేపల్లె మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ ఆకురాతి రామచంద్రరావును కలిసి మున్సిపల్ కార్మికుల సమస్యలపై వారు తీసుకుంటున్న చర్యలు గూర్చి వివరంగా అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మిగతా 2 లో

సేద్యంలో సూక్ష్మానికి ప్రోత్సాహం

రాయితీని భారంగా మార్చిన వైసీపీ

100% ఊతమిస్తున్న కూటమి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : సూక్ష్మ సేద్యానికి మరింత ఊతమిచ్చేలా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసు కుంది. గత వైకాపా పాలకులు తొంభై శాతం రాయితీని సన్న, చిన్నకారు రైతులకే పరిమితం చేశారు. అయిదెక రాలు పైన ఉన్న వారికి 70 శాతం రాయితీ వర్తింప జేశారు. ఎస్సీ, ఎస్టీ రైతుల్లోనూ కోత విధించారు. అయిదెకరాల పైన పొలముంటే రాయితీలో కోత విధించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఈ వ్యవసాయ సీజన్ నుంచి వీరందరికీ పెద్ద ఉప శమనమిచ్చేలా నిర్ణయం తీసుకుంది.

గతంలో ఎస్సీ, ఎస్టీలకూ భారం..

గత టీడీపీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు వంద శాతం రాయితీ వర్తింపజేయగా వైసీపీ ప్రభుత్వం 90 శాతానికే పరిమితం చేసింది. దీంతో జీఎస్టీ ఇతర ఖర్చులతో కలిపి ఒక్కో ఎకరాకు సరాసరి రూ.9 వేలు వరకు సదరు సామాజిక వర్గానికి చెందిన రైతులు భరించాల్సి వచ్చింది. కట్టలేని వారు పథకానికి దూరమయ్యారు. ప్రస్తుత ప్రభుత్వం ఈ వర్గానికి వంద శాతం రాయితీ కల్పించింది.

నేరుగానూ నమోదు చేసుకోవచ్చు..

జిల్లాలో 2024- 25 ఆర్థిక సంవత్సరంలో 10,404 హెక్టార్లలో రైతులు సూక్ష్మ సేద్యం పరికరాలు అమర్చుకున్నారు. ఈ ఏడాది కనీసం పది వేల హెక్టార్లలో అమలుకు ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించింది. ఆ మేరకు రైతుల నుంచి దరఖాస్తులు తీసుకుంటున్నాం. సమీపంలోని సచివాలయానికి వెళ్లి ఆధార్, పొలం 1బి, బ్యాంకు ఖాతా నకళ్లతో దరఖాస్తు చేసుకోవాలి. ఏపీఎంఐపీ యాప్లో నేరుగా 'సెల్ఫ్ రిజిస్ట్రేషన్' ఐచ్ఛికంతో నమోదు చేసుకోవచ్చు.

చిన్న సన్నకారుకూ వరం..

ఎస్సీ, ఎస్టీయేతర రైతులకు గత తెదేపా ప్రభుత్వం పదెకరాల వరకు 90 శాతం రాయితీ ఇవ్వగా. వైకాపా ప్రభుత్వం అయి దెకరాలకే వర్తించేలా చేసింది. 5-10 ఎకరాల మధ్య ఉన్నవారికి 70 శాతం రాయితీ ఇవ్వడంతో రైతులు ఎకరాకు రూ.9 వేలు భరించాల్సి వచ్చింది. దీంతో పదెకరాలున్న చిన్నకారు రైతులు సూక్ష్మ సేద్యానికి దూరమయ్యారు. ఇటువంటి వారికి కూటమి ప్రభుత్వం 90 శాతం రాయితీ కల్పించేలా ఉత్తర్వులిచ్చింది.

విశాలాంధ్ర epaper.visalaandhra.com శుక్రవారం 30 మే । 2025

మొదటి పేజీ తరువాయి

చివుకుల శేషశాస్త్రి ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

కోసం ఉద్యమించిన విప్లవ కారుడు శేషశాస్త్రి అన్నారు. నేడు శాస్త్రిని స్మరించుకోవడం కమ్యూనిస్టు ఉద్యమ కారులందరిని స్మరించుకున్నట్లేనన్నారు. ఎందరో పుడతారు మరణిస్తారు అయితే కొందరు మాత్రం ప్రజల్లో నిరంతరం జీవించే ఉంటారన్నారని వారిలో చివుకుల శేషశాస్త్రి ఒకరు అన్నారు. శేషశాస్త్రి భౌతికంగా లేకపోయినా ఆయన స్ఫూర్తి నేటి తరానికి అవసరమన్నారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోనే తొలిసారిగా మునిసిపల్ పారిశుధ్య కార్మికుల సంఘం ఏర్పాటు చేసి వారి సమస్యల కోసం పోరాటం చేశారన్నారు. ఇప్పటికీ బాపట్ల పట్టణంలో ఉప్పరపాలెం ప్రాంతంలో ఆయనను స్ఫూర్తిగా తీసుకొని వారి పిల్లలకు శేషశాస్త్రి అని పేర్లు పెట్టుకున్న వారు ఎంతోమంది ఉన్నారన్నారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు మేకల ప్రసాద్ మాట్లాడుతూ ప్రజ ప్రజలు ఉద్యమిస్తేనే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు కుల నిర్మాణం నిర్మూలన కోసం ఎంతగానో కృషి చేశారన్నారు బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన శేషశాస్త్రి ని మన జాతులకు సమాజంలో ప్రత్యేక స్థానం కల్పించేందుకు పోరాటం చేశారన్నారు. నల్లమడ రైతు సంఘం నాయకులు కొల్ల రాజమోహన్ మాట్లాడుతూ కామ్రేడ్ చూపుల శేషశాస్త్రి కొల్లా వెంకయ్య ఉద్యమస్ఫూర్తితో నల్లమడ రైతు ఉద్యమాన్ని కొనసాగించి రైతు సమస్యల పై పోరాడుతామన్నారు. తొలుత చెవుకుల శేషశాస్త్రి స్మారక స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీల నాయకులు ప్రజాసంఘాల నాయకులు శేషశాస్త్రికి ఘన నివాళులర్పించారు. కే శరత్ కోట,వెంకటేశ్వర్ రెడ్డి,సభలో విప్లవ గీతాలు ఆలపించారు. సభలో కుల నిర్మూలన పోరాట సమితి నాయకులు కృష్ణ సిపిఐ ఎంఎల్ రేపల్లె ప్రాంత నాయకురాలు మండల శోభారాణి, పొందుగుల మస్తాన్రావు, బిఎస్పి పార్టీ నియోజకవర్గ బీఎస్పీ జిల్లా పార్టీ అధ్యక్షులు గుదే రాజారావు, ప్రసంగించిన సభలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండయ్య, పార్టీ నాయకులు నూతలపాటి కోటేశ్వరరావు, వై భాస్కరరావు, నాగేశ్వరరావు, అద్వా నాయకురాలు సుభాషిని పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

జూన్ 9వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని శామ్యూల్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకుడు కోన శ్రీను,ఏఐటీయూసీ బాపట్ల జిల్లా అంగన్వాడి వర్కర్స్అండ్ హెల్పర్స్ అసోసియేషన్ కార్యదర్శి సింగం వాణిశ్రీ, ఏఐటీయూసీ నాయకులు పడమటి బిక్షాలు,ముత్యాల లక్ష్మణరావు,ఎర్రం శెట్టి పోతురాజు,చుక్కాకుల వెంకటేశ్వరమ్మ,దున్న చిన్నారి బాబు,దున్న కిరణ్,ఎర్రం శెట్టి రఘురాం తదితరులు పాల్గొన్నారు.

అన్యాక్రాంతమైన భూములను పేదలకు పంచాలి

విద్యాభివృద్ధికి తోడ్పడాలని తీర్మానం చేయడం జరిగినది. మండలంలో ఉన్న పునుగోడు రిజర్వాయర్ ను వెలుగొండ ప్రాజెక్టు పరిధిలోకి తీసుకురావాలని దీనితో సాగునీరు త్రాగునీరు అందుతుందని తీర్మానం చేయడం జరిగినది. నడికుడి శ్రీకాళహస్తి రైల్వే మార్గ పనులను త్వరితగతిన పూర్తి చేసి రైలు సౌకర్యం కల్పించి దూర ప్రాంతలకు ప్రజల ప్రయాణ సౌకర్యాన్ని సులభతరం అయ్యేలాగా చూడాలని దీనితో వాణిజ్య వ్యాపారాలతో పాటు జీవన సౌలభ్యం మెరుగుపడుతుందని రైలు మార్గాన్ని త్వరగా పనులు పూర్తి చేయాలని మహాసభ తీర్మానం చేయడం జరిగినది. పేదలకు గ్రామాలలో మూడు సెంట్లు పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు ఇంటి నివేది స్థలాలు కల్పించి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని రాష్ట్రవ్యాప్త ఉద్యమంలో భాగంగా కనిగిరిలో ఉద్యమాన్ని ఉధృతం చేయాలని మహాసభ తీర్మానం చేయడం జరిగినది. కనిగిరి పట్టణంలో రోడ్లు డ్రైనేజీ సౌకర్యాలను మెరుగుపరుస్తూ పట్టణంలో ట్రాఫిక్ సమస్య లేకుండా చేయాలని తీర్మానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వై రవీంద్రబాబు, సయ్యద్ యాసిన్, జిపి రామారావు, గుజ్జుల బాలిరెడ్డి పందిటి మోహన్, షేక్ గులాం హుస్సేన్, సయ్యద్ ఖాదర్ మస్తాన్, పుట్టా సుబ్బారావు, సిహెచ్ పవన్ కళ్యాణ్, బృంగి సుబ్రహ్మణ్యం, జయంపు పవిత్ర, ఏఐటియుసి నాయకులు కాసిం పీరా, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు మాచపల్లి పూర్ణచంద్ర రాజు పాల్గొన్నారు.

కౌలు గుర్తింపు కార్డుదారులకే రాయితీ

విశాలాంధ్ర-ముండ్లమూరు : పంట సాగు చేసే కౌలు రైతులకు తగిన గుర్తింపు కార్డు కలిగి ఉంటేనే పంట రుణాలు, ప్రభుత్వ రాయితీలు పొందగలుగుతారని తహసిల్దార్ ఎల్ లక్ష్మీనారాయణ సూచించారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో గురువారం వీఆర్వోలు ఆర్ ఎస్ కే సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఎల్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వాస్తవ సాగుదారుడు వివరాలను ఆర్ఎస్ కె సిబ్బంది గుర్తించి గ్రామ విఆర్ఓ లకు అందజేయాలన్నారు. ప్రతి రెవెన్యూ గ్రామాలలో వీఆర్వోలు, ఆర్ఎస్కే సిబ్బంది ముందుస్తుగా రైతులకు నాయకులకు ప్రజాప్రతినిధులకు తెలియజేసి సమావేశం నిర్వహించాలన్నారు. వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫరూక్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ కు ముందుగానే వాస్తవ సాగుదారుడు ఆర్ ఎస్ కే సిబ్బందిని, కలిసి కౌలు కార్డు పొందాలని సూచించారు. సాగుదారు పత్రం ఉన్నవారికి ప్రభుత్వ పథకాలైన ఈ పంట నమోదు, అన్నదాత సుఖీభవ, విత్తనాల పంపిణీ, సూక్ష్మ పోషకాలు, మొదలగునవి రైతులకు రాయితీపై అందించడం జరుగుతుందన్నారు. రి సర్వే జరిగిన గ్రామాలలో ఎల్ పి ఎం నంబర్ ఆధారంగా కౌలు కార్డులు జారీ చేయాలని తెలిపారు. జూన్ నెల చివరి వారం లోపు ప్రతి కౌలుదారుడి కి పంట సాగుదారు హక్కు పత్రం జారీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

మేట్ల వ్యవస్థ కూలీల ఉపాధికి దోహదం

విశాలాంధ్ర-వెలిగండ్ల : మేట్ల వ్యవస్థ కూలీలకు ఉపాధి కలిగించడంలో దోహదపడుతుందని ఉపాధి హామీ అధికారి శ్రీనివాస్ నాయక్ అన్నారు. గురువారం మండలంలోని జరుగుతున్న ఉపాధి పనుల పర్యవేక్షణలో భాగంగా కంకణం పాడు, మొగల్లూరు గ్రామాల ఉపాధి పనులను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేట్ల వ్యవస్థతో కూలీలకు ఉపాధి కల్పించుటకు దోహదపడుతుందని, పనులకు హాజరవుతున్న కూలీలు పనివేళలు పాటించి, పని చేస్తే వారికి కనీస వేతనం దక్కుతుందని ఉదయం ఆరు గంటలకు పని ప్రదేశానికి హాజరై 10.30 వరకు పని చేస్తే కూలి గిట్టుబాటు అవుతుంది అంతే తప్ప కూలీలను మేట్లు తప్పుదోవ పట్టించవద్దని అన్నారు. పనిలో నాన్యత హాజరు పరిశీలించి, 18 సంవత్సరములలోపు పిల్లలు, ఇతర పేర్లతో ఉండే వ్యక్తులు పనికి రావద్దని, పనికి హాజరు కానీ వారికి హాజర్లు వేయొద్దని సిబ్బందికి సూచించారు.

చౌక ధరల దుకాణాల తనిఖీ

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని పలు గ్రామాల్లోని చౌకదారుల దుకాణాలను గురువారం మండల తాసిల్దార్ ఆవుల సురేష్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాల్లోని స్టాకును మిషన్లోని స్టాకును పరిశీలించారు సరుకులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో డీలర్లకు సమావేశం ఏర్పాటు చేసి వారితో మాట్లాడారు డీలర్లు అవినీతికి పాల్పడిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా డీలర్లకు పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో డీలర్లు పాల్గొన్నారు.

గ్రేడ్-2 మున్సిపాలిటీగా గిద్దలూరు

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరు ప్రజలకు ఇది గర్వించదగిన సమయం అని, సంవత్సరాలుగా ప్రజలు కోరుకుంటూ, నేను ఎన్నో మార్లు వేదికలపై నిలబడి హామీ ఇచ్చిన రెండవ స్థాయి మున్సిపాలిటీ (గ్రేడ్-2 మున్సిపాలిటీ) హోదా ఇప్పుడు సాకారమైందని, గురువారం విడుదలైన జీవో ఎంఎస్ నెంబర్ 89 ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఈ ఉత్తర్వును జారీ చేసిందని గత రెండేళ్లుగా గిద్దలూరు పంచాయతీ ఆదాయ, వ్యయ వివరాలను సమీక్షించిన అనంతరం, మున్సిపల్ పరిపాలన శాఖ ఈ నిర్ణయం తీసుకుందని, ఇది మన అభివృద్ధికి గ్రీన్ సిగ్నల్ అని శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేసారు. ఈ హోదాతో వచ్చే ప్రయోజనాలు చాలా ఉన్నాయని, అందులో అభివృద్ధి నిధుల పెంపు, మెరుగైన మౌలిక వసతులు (రోడ్లు, డ్రైనేజ్, స్ట్రీట్ లైట్స్), మున్సిపల్ సిబ్బంది నియామకం, పారిశుద్ధ్య నిర్వహణలో మెరుగుదల, గృహ నిర్మాణ పథకాలకు ప్రాధాన్యం,పట్టణ ప్రణాళికలో సమగ్రత వుంటాయని, ఇది కేవలం ఒక హోదా మార్పు కాదని, ఇది మన పట్టణం అభివృద్ధి దిశగా వేసిన మైలురాయి అని, గిద్దలూరును ఆధునిక పట్టణంగా తీర్చిదిద్దేందుకు ఇది ఒక శుభారంభం అని కొనియాడారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి నారాయణకి, అధికారులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గిద్దలూరు నియోజక వర్గ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా మరింత కృషి చేస్తాను అని తెలియజేశారు.

వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్తో ఖరీఫ్ కార్యక్రమం

విశాలాంధ్ర-కురిచేడు : మండలంలోని పొట్లపాడు కురిచేడు గ్రామాలలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ లో భాగంగా ఫ్రీ ఖరీఫ్ కార్యక్రమాన్ని కెవికె నోడల్ ఆఫీసర్ టి మానస ఆధ్వర్యంలో గురువారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ రాబోయే కరీఫ్ కు రైతులు ఈ విధంగా శాస్త్రవేత్తల సలహాలతో సన్నద్ధమవ్వాలని తెలిపారు. అదే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల అభ్యున్నతికి చేయూతగా అందించే వివిధ రకాల పథకాలు గురించి ఈ కార్యక్రమం ద్వారా తెలియజేశారు. డాక్టర్ సి సి హెచ్ వరప్రసాదరావు ప్రధాన శాస్త్రవేత్త మాట్లాడుతూ ఖరీఫ్ సాగు సన్నద్ధమయ్యే రైతులు ముందుగా వారి వారి పొలాలను దుక్కులను చేపట్టాలని తద్వారా భూమి నుండి ఆశించే వేరుకుళ్ళు నుండి పంటల రక్షించుకోవచ్చునని అంతేకాకుండా కలుపును కూడా సమర్థవంతంగా అరికట్టవచనం తెలిపారు. మట్టి నీటి పరీక్షల ప్రాముఖ్యతను తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి బి మధుబాబు మాట్లాడుతూ ఈ పంట నమోదు మరియు రాష్ట్ర ప్రభుత్వం రైతులు కందించే వివిధ పథకాలు వివరాలు తెలియజేశారు. ఉద్యాన వన అధికారి బి ధనలక్ష్మి మాట్లాడుతూ గ్రామాలలో ఏ ఏ పంటలు అనుకూలంగా ఉంటాయి ఏ పంటలకు సాగు చేసుకోవాలి వాటిలో యాజమాన్య పద్ధతులు ఎలా చేపట్టాలో తెలియజేశారు. అదే విధంగా ఉద్యానవన పంటలకు సబ్సిడీ వస్తుందని అవి ఎవరికి వర్తిస్తాయో తెలియజేశారు. అదే విధంగా ఆయా అనుబంధ శాఖల అధికారులు ఈ కార్యక్రమం ద్వారా వారు అందించే సేవలో గురించి రైతులకు క్లుప్తంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు స్వయంగా వారి వారి సమస్యలను నేరుగా అధికారులకు వివరించి వారి సమస్యలు పరిష్కారం పొందగలిగారు. ఈ కార్యక్రమంలో కే రామిరెడ్డి ఆత్మ ఒంగోలు రామాంజనేయులు మరియు వివిధ అనుబంధ శాఖల అధికారులు రైతులు పాల్గొన్నారు.

మహానాడుకు టీడీపీ శ్రేణులు

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : కడప జిల్లాలో జరుగు తున్న టీడీపీ మహానాడుకు గురువారం ఉదయం యర్ర గొండపాలెం నియోజకవర్గం నుంచి భారీ స్థాయిలో నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. మాజీ జెడ్పీ ఉపాధ్యక్షుడు డాక్టర్ మన్నె రవీంద్ర పర్యవేక్షణలో పదుల సంఖ్యలో వాహనాల్లో బయలుదేరి వెళ్లారు. టీడీపీ నాయకులు షెక్ జిలానీ, వడ్లమూడి లింగయ్య, చేకూరి ఆంజనేయులు, మాగులూరి వెంకటనారాయణ, వేగి నాటి శ్రీనివాస్, తదితరులు వాహనాల్లో తరలివెళ్లారు.

ఫ్లోరోసిస్ వ్యాధిపై అవగాహన

విశాలాంధ్ర-పీసీపల్లి : ఫ్లోరోసిస్ వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ అనిల్ అన్నారు. గురువారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు యషిత అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ మనం తాగేనీరు తీసుకొనే ఆహార పదార్థాల్లో ఫ్లోరైడ్ 1.5 శాతం అధికంగా ఉన్నందున ఈ వ్యాధి బారినపడుతున్నామన్నారు. ఈ వ్యాధి సోకినవారికి దంత ఎముకల సంబంధిత లక్షణాలు అధికంగా ఉంటాయని ముఖ్యంగా ఎముకల్లోని గుజ్జుపోయి గుల్లగా మారిపోతాయన్నారు. అందుకే చిన్న చిన్న దెబ్బలు తగిలినా ఎముకులు విరిగి పోవడం జరుగుతుందన్నారు. దీని నివారణకు కాల్షియం అధికంగా ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ భాగ్యవేణి సూపర్వైజర్ రేణుకా దేవి ఏఎన్ఎం లు ఎంఎల్ హెచ్ పి ఎస్ లు తదితరులు పాల్గొన్నారు.

శ్రీశాంత్‌కు ఎంపీపీ సన్మానం

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : విద్యార్థికి రోల్ బాల్ ఛాంపియన్షిప్ వరల్డ్ కప్‌కు ఎంపికైన శాంతి శ్రీశాంత్‌ను గురువారం దోర్నాల మండల ఎంపీపీ గుమ్మా పద్మజ యల్లేష్ పూలమాలతో, శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గుమ్మా పద్మజ ఎల్లేష్ మాట్లాడుతూ దక్షిణాఫ్రికా కెన్యాతో జరగనున్న రోల్ బాల్ ఛాంపియన్షిప్ వరల్డ్ కప్ - 2025 కి ఇండియా టీమ్ తరఫున సెలెక్ట్ అయిన మోటాపర్తి శ్రీశాంత్‌ను మరియు కోచ్ శిల్పా వాగ్గేలను హైదరాబాద్ లోని సిఆర్పీ క్యాంప్ కార్యాలయం నందు దోర్నాల ఎంపీపీ దంపతులు గుమ్మా పద్మజ యల్లేష్‌లు ఘనంగా సన్మానించిన శుభాకాంక్షలు తెలిపారు. రోల్ బాల్ ఛాంపియన్షిప్ వరల్డ్ కప్ - 2025 లో మంచి ప్రదర్శన కనబర్చాలని కోరుతూ "ఆల్ ది బెస్ట్" తెలియజేశారు.

సీపీఐ పామూరు మండల కార్యదర్శిగా పోతల ప్రభాకర్

పోతల ప్రభాకర్



పాలపర్తి మస్తాన్ రావు.

రాగిపాటి సూరిబాబు

విశాలాంధ్ర-పామూరురూరల్: సీపీఐ ఆరవ మండల మహా సభలు మంగళవారం స్థానిక గుజ్జుల ఎల్లమందరెడ్డి భవన్ లో జరిగాయి. మహాసభలో ఆమోదించిన తీర్మానాలు, నూతన కమిటీని గురువారం సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి ప్రకటిం చారు. 31 మందితో నూతన సమితి, తొమ్మిది మందితో నూతన కార్యవర్గం ఎన్నుకున్నారని, మండల కార్యదర్శిగా తిరిగి ప్రభాకర్ సహాయ కార్యదర్శు లుగా పాలపర్తి మస్తాన్ రావు, రాగి పాటి సూరిబాబు లను ఎన్నుకోవడం జరిగిందని మౌలాలి తెలిపారు. ట్రిబుల్ ఐటీ కాలేజీ శంకుస్థాపన చేసిన దూబగుంట్ల లోనే నిర్మాణం చేపట్టా లని మహాసభ తీర్మానం చేయడం జరిగింది. నిమ్జ్ లో పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి, ఉద్యోగ అవ కాశాలు కల్పించాలని, మండలంలో జ్యూస్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని, మోపాడు రిజర్వాయర్‌ను వెలిగొండ ప్రాజెక్టుకు అనుసంధానం చేయాలని, మండలంలో ఇల్లులేని పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, రేషన్ కార్డుకు ఉన్న నిబంధనలు సడలించి వెంటనే కార్డు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని, విరాట్ నగర్ లో నివాసం ఉంటున్న ప్రజలకు రోడ్లు, డ్రైనేజీ ఏర్పాటు చేయాలని, అక్కడ గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న వారికి పట్టాలు ఇవ్వాలని, పాత, కొత్తచెరువు కట్టలను పటిష్టపరిచి వాకింగ్ ట్రాకులుగా మార్చి సౌకర్యాలు కల్పించాలని చేసిన తీర్మానాలను మహాసభ ఆమోదించింది. తీర్మానాల అమలు కొరకు భవిష్యత్తులో కమ్యూనిస్టు పార్టీ పోరాటాలకు సిద్ధం కాబోతున్నట్లు మండల కార్యదర్శి పి.ప్రభాకర్ తెలిపారు.

డీఐఈఓ కొండపల్లికి ఘన సన్మానం

విశాలాంధ్ర-తాళ్లూరు: జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ (ఎఫ్ఏసీ)గా నియమితులైన తాళ్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కొండపల్లి ఆంజనేయులు ను కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం ఘనంగా సన్మానించారు. ఆయనకు పూల మాలలు వేసి అభినందనలు తెలిపారు. లెక్చరర్స్ రాజశేఖర్ , లక్ష్మయ్య, జేపీ రామక్రిష్ణా రెడ్డి, బ్రహ్మా రెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస రావు, సుబ్బ రామయ్య , శ్యాంసన్ , జయపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

మహానాడులో ప్రకాశం నేతలు

విశాలాంధ్ర-ఒంగోలు: కడపలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ పండుగ మహానాడు చివరి రోజు వేదికపై ఉమ్మడి ప్రకాశం జిల్లా టీడీపీ ప్రజాప్రతినిధులు గొట్టిపాటి రవి, డాక్టర్ నూకసాని బాలాజీ, ఎరిక్షన్ బాబు, ఎంఎం కొండయ్యలతో కలిసి ఒంగోలు శాసనసభ్యులు మరియు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్ రావు పాల్గొన్నారు.

మండవకు శివం ఫౌండేషన్ ట్రస్ట్ సత్కారం

విశాలాంధ్ర-ఒంగోలు : ఆంధ్రప్రదేశ్ కమ్మవారి సేవా సమాఖ్య చారిట బుల్ ట్రస్ట్ రాష్ట్ర అధ్య క్షులుగా ఎన్నికైన పారి శ్రామికవేత్త సామాజిక సేవకులు మండవ మురళీకృష్ణను ఒంగోలు సంతపేటలోని శివం ఫౌండేషన్ కార్యా లయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కాశీనాయన ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. శివం ఫౌండే షన్ చైర్మన్ గొల్లపూడి శ్రీహరి శాలు వాకప్పి గజమాలతో సత్కరించారు. శ్రీహరి మాట్లాడుతూ తాను శివం ఫౌండేషన్ పెట్టడంలో మండవ ముర ళీకృష్ణ తోడ్పాటు ఎంతో ఉందని, వారితోపాటు ఇంకా ఎంతోమంది శ్రేయోభిలాషులు శివం ఫౌండేషన్ ఎదుగుదలకు తోడ్పాటు అందించారని, అటువంటి మండవ మురళీకృష్ణ ఆంధ్రప్రదేశ్ కమ్మవారి సేవా సమాఖ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్‌గా ఎంపిక కావటం ఇంకా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సమాజానికి ఆయన అందిస్తున్న ఎన్నో సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. ఈ సందర్భంగా శివం నిత్య అన్నదాన వాహనం ద్వారా ఒంగోలు నగరంలోని 300 మంది పేదలకు అనాథలకు అన్నదానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు, గుండ్ల కమ్మ సాహితీ సేవా సమాఖ్య అధ్యక్షులు మండవ సుబ్బారావు, చౌదరి, మన్నం శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

ఖరీఫ్ సాగుకులో దుక్కులు చేపట్టాలి



విశాలాంధ్ర-దొనకొండ: ఖరీఫ్ సాగుకు సన్నద్ధమయ్యే రైతులు పొలాల్లో లోదుక్కులు చేపట్టా లంటూ దర్శికి చెందిన కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డా.జి.రమేష్ తెలిపారు. మండ లంలోని ఆరవల్లిపాడు, తెల్లబాడు గ్రామాల్లో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్‌లో భాగంగా ప్రీ-ఖరీఫ్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లా డుతూ ముందస్తుగా లోదుక్కులు చేపడితే భూమి నుండి ఆశించే వేరు కుళ్ళు తెగులు, కలుపు నుండి పంటను రక్షించుకోవచ్చన్నారు. పశు సంవర్థక ప్రధాన శాస్త్రవేత్త డా.యం.షణ్ముగం మాట్లాడుతూ పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్లల్లో వచ్చే సీజనల్ వ్యాధు లు, వాటి యాజమాన్య పద్ధతులను వివరించారు. జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల అభ్యున్నతికై చేయూతగా అందిస్తున్న పలు పథ కాలను వివరించారు. ఉద్యానవన అధి కారి రమేష్‌దాస్ మాట్లాడుతూ ఉద్యాన పంటల సాగు, రాయితీ, అనుబంధ శాఖలు అందించే సేవలను వివరిం చారు. రైతులు అడిగిన పలు సమస్య లకు వారు పరిష్కార మార్గాలు తెలియ జేశారు. కార్యక్రమంలో కేవికే అధికా రులు కె.సంధ్యారాణి, జిసిహెచ్ నారా యణ, రమేష్‌దాస్, ఆయా శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

కడపకు భారీగా తరలి వెళ్లిన తెలుగు తమ్ముళ్లు

విశాలాంధ్ర-పామూరు : కడపలో జరుగుతున్న మహానాడు ముగింపు బహిరంగ సభకు కనిగిరి శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పామూరు మండలం నుండి భారీ గా తెలుగు తమ్ముళ్లు గురువారం ఉదయం తరలి వెళ్లారు. మండలంలోని కంబాలదిన్నె ఇనిమెర్ల అయ్యవారిపల్లి తూర్పు కోడిగుడ్లపాడు వగ్గంపల్లి తదితర గ్రామాల నుండి ప్రత్యేక వాహనాలలో వెళ్లారు. మోపాడు ప్రాజెక్టు సూపర్ చైర్మన్ చుంచు కొండయ్య, ఎంపీటీసీ బొల్లా నరసింహారావు, పట్టణ టిడిపి అధ్యక్షులు సయ్యద్ అమీర్ బాబు, ఇర్రి కోటిరెడ్డి, షేక్ చిన హాజీ గౌస్, పాలపర్తి రమణయ్య తూర్పు కోడిగుడ్లపాడు సర్పంచ్ దారపనేని కొండబాబు తదితరుల నాయకత్వంలో తెలుగు తమ్ముళ్లు కడపకు తరలి వెళ్లారు.

ఆకుపాటిని కలసిన నాయకులు

విశాలాంధ్ర-పామూరు : పట్టణంలోని ఆకుపాటి క్యాంపు కార్యాలయంలో ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్‌ను పలువురు రాజకీయ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. జరుగుమల్లి ఎంపీపీ బెల్లం సత్యం, ప్రకాశం జిల్లా మాజీ పశుసంవర్థక శాఖ అధ్యక్షులు కుప్ప రంగా సాయి, మద్దిపాడు మాజీ ఎంపీపీ అప్పల కుమార స్వామి, యువ నాయకులు నసీర్‌లను వెంకటేష్ తన కార్యాలయంలోకి ఆహ్వానించి సత్కరించారు.

పండుగ వాతావరణంలో రేషన్ పంపిణీ చేయాలి: తహశీల్దార్

విశాలాంధ్ర-తాళ్లూరు: రేషన్ డీలర్లు రేషన్ దుకాణాల వద్ద పండుగ వాతావరణాన్ని కల్పించి రేషన్ సరుకులను పంపిణీ చేయాలని తహశీల్దార్ సంజీవ రావు కోరారు. జూన్ నెల నుండి ఎండీయూ వాహనాలు రద్దు అయి రేషన్ దుకాణాల వద్ద బియ్యం వగైరాలు తీసుకోవాల్సి రావటంతో డీలర్లకు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రేషన్ దుకాణాల వద్ద ఎలక్ట్రానిక్ వేయింగ్ మిషన్ లు లీగల్ మెట్రాలజీ వారిచే తనిఖీ చేయించి ధృవీకరణ పత్రం పొందుపరచాలని చెప్పారు. దుకాణా బోర్డును అందరికి కనిపించేలా ఏర్పాటు చేసి అందులో అథరైజ్డ్ డీలర్ పేరు, జాయింట్ కలెక్టర్, ఆర్ డీఓ, తహసీల్దార్ పేరు, ఫోన్ నంబర్లు ఉండేలా చూడాలని కోరారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు , సాయంత్రం నాలుగు గంటల నుండి 8 గంటల వరకు నిత్యావసర సరుకులు పంపిణీ చెయ్యాలని కోరారు. 65 సంవత్సరములు దాటిన వృద్ధులకు , దివ్యాంగులకు డీలర్లు వారి ఇంటి వద్దకే సరుకులు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. డిప్యూటీ తహసీల్దార్ ఇమ్మానియేల్ రాజు, విఆర్ఓ చంద్రశేఖర్ రావు తదితరులు పాల్గొన్నారు.

మహానాడులో తెలుగు తమ్ముళ్లు సందడి

విశాలాంధ్ర-కొనక నమిట్ల : కడపలో జరిగిన తెలుగు దేశం పార్టీ మహానాడు కార్యక్రమం లో కొనకనమిట్ల మండల తెలుగు తమ్ముళ్లు గురువారం సందడి చేశారు. టిడిపి అధ్యక్షుడు మూరబోయిన బాబురావు ఆధ్వర్యంలో మండలంలోని పలుగ్రామాల నుంచి అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు మహానాడులో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రెటరీ ముఖ్వా కాటమరాజు చిన్నారి కట్ల నీటి సంఘం అధ్యక్షులు దేవి రెడ్డి శ్రీనివాసుల రెడ్డి నాయకులు పరిటాల సుబ్బయ్య ,మాజీ ఎంపిటిసి సభ్యుడు దాసు,నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో మహానాడులో పాల్గొన్నారు.

బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటుకు భూములు పరిశీలన

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని పెదారికట్ల ఇరుసలగుండం గ్రామాల్లోని ప్రభుత్వ భూములను ఒంగోలు జాయింట్ కలెక్టర్ రేణంకి గోపాలకృష్ణ గురువారం పరిశీలించారు. ఆయా గ్రామాల్లోని సర్వేనెంబర్ 692 ,694,695 సర్వే నెంబర్లలో గల భూములలో సుమారు 600 ఎకరాల్లో ప్రభుత్వ ఆదేశాల మేరకు బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటుకు భూములను పరిశీలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఆవుల సురేష్ వీఆర్వోలు దిలీప్ కుమార్,రాజశేఖర్ గ్రామ సర్వేలు పాల్గొన్నారు.

బైకిస్టుకు తీవ్ర గాయాలు

విశాలాంధ్ర- పొదిలి : ఒంగోలు రహదారిపై కాటూరి వారి పాలెం సమీపంలోని సివి రామన్ బీఈడీ కళాశాల సమీపంలోని భారత్ పెట్రోల్ బంకు వద్ద టిప్పర్ బైక్ ను ఢీకొని పెట్రోల్ బంకు పై దూసుకువెలన సంఘటన గురువారం చోటుచేసుకుంది గాయాలయ్యాయి క్షతగాత్రుని పొదిలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ప్రథమ చికిత్స నిర్వహించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం ఒంగోలుకు తరలించడం జరిగింది. క్షతగాత్రుని వివరాలు వినుకొండ తాలూకా

పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు పూర్తికి

మలిదశ పోరాటానికి సిద్ధం కావాలి

విశాలాంధ్ర-రాచర్ల : మండల కేంద్రమైన రాచ ర్లలో సీపీఐ గిద్దలూరు నియోజకవర్గ మహాసభలు కామ్రేడ్ దొనపాటి భూపాల్ రెడ్డి ప్రాంగణంలో గురువారం ఘనంగా జరిగాయి. ఈ మహాసభ లకు సీపీఐ సీనియర్ నాయకులు దాకాల పుల్ల య్య, బత్తిన శ్రీనివాసులు అధ్యక్ష వర్గంగా వ్యవ హరించారు. మహాసభలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీపీఐ జిల్లా కార్యదర్శి యం.యల్.నారాయణ మాట్లాడుతూ ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంత ప్రజల ప్రాణప్రదమైన పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుకు నాలుగువేల కోట్లు నిధులు అవసరమై ఉండగా రాష్ట్ర ప్రభుత్వం ఈ బడ్జెట్లో కేవలం 309 కోట్లు మాత్రమే కేటాయించింది. ఈ కేటాయింపులు పాత బకాయిల చెల్లింపులకు సరిపోని పరిస్థితి ప్రస్తుతం ఉన్నది. ప్రాజెక్టు పనులు ఇంకా ప్రారంభం కాలేదు . రెండు సంవత్సరాల్లో ప్రాజెక్టును పూర్తి చేసి నీళ్లు ఇస్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం మాటలు ఆచరణలో ఏమాత్రం పని ముందుకు సాగడం లేదు కావున రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నాలుగు వేల కోట్ల రూపాయలు ఈ ప్రాజెక్టు కేటాయించి వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి జిల్లా ప్రజానీకానికి సాగునీరు సాగునీరు అందించాలని అందుకోసం మలిదశ పోరాటానికి భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) సమాయత్తమవుతున్నదని ఈ పోరాటంలో ప్రజలు పెద్ద ఎత్తున కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. గత నెల 22వ తేదీన పాకిస్తాన్ తీవ్రవాదులు కాశ్మీర్లో మారణకాండను సృష్టించి 26 మంది అమాయక పర్యాటకులను దుర్మార్గంగా కాల్చి చంపారని దానికి ప్రతీకారంగా భారత ప్రభుత్వం ఆపరేషన్ సింధూర పేరు తోటి పాకిస్తాన్ తీవ్రవాద స్థావరాలపై దాడి చేసి తీవ్రవాద స్థావరాలను ధ్వంసం చేసి 100 మంది తీవ్రవాదులను మట్టుపెట్టామని ప్రభుత్వం ఘనంగా ప్రకటించుకున్నది. భారత పాకిస్తాన్ యుద్ధం సందర్భంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఫోన్ కాల్ తో యుద్ధాన్ని ఆపివేసి కాల్పుల విరమణ ప్రకటించడం సరైనది కాదని నారాయణ అన్నారు. మరొకవైపున ఆపరేషన్ కగారి పేరుతో భారతదేశం లోని మధ్య భారతంలో అటవీ ప్రాంత గిరిజనులను ఆదివాసీలను అత్యంత పాశవికంగా కాల్చి చంపడం దుర్మార్గమైన చర్యని ఆయన అన్నారు. మావోయిస్టులను మట్టి పెడతాం. మావోయిస్టు పార్టీని అంతం చేస్తామని భారత ప్రభుత్వం కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ప్రకటించడం సిగ్గుచేటని నారాయణ దుయ్యబట్టారు. ఆపరేషన్ ఖగార్ పేరుతో అటవీ ప్రాంతంలో ఉన్న అపారమైన ఖనిజ సంపదను బడా కార్పొరేట్ కంపెనీలకు అదాని,అంబానికు అప్పజెప్పడానికే కేంద్ర ప్రభుత్వం బరితెగించి ఈ హత్యలకు పూనుకున్నదని నారాయణ దుయబట్టారు. వెంటనే ఆపరేషన్ నిలుపుదల చేసి మావోయిస్టు పార్టీ తో శాంతి చర్చలు జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాహాటంగా దేశంలో ప్రజా వ్యతిరేక విధానాలు అమలుకు పూనుకుంటున్నారని దీనికి వ్యతిరేకంగా ప్రజల పోరాటాలకు సమయత్తం కావాలని ఆయన పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ 1917లో రష్యాలో విజయవంతమైన సోషలిస్టు విప్లవస్ఫూర్తితో 1925 డిసెంబర్ 26వ తేదీన కాన్పూర్ నగరంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆవిర్భవించిందని కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల శతజయంతి ఉత్సవాలు దేశ వ్యాపితంగా ఘనంగా జరుగుతున్నాయని ఆయన

సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.ఎల్.నారాయణ

రాచర్లలో ఘనంగా గిద్దలూరు నియోజకవర్గ మహాసభ

తెలిపారు. ఈ నేపథ్యంలో సిపిఐ రాష్ట్ర 28వ మహాసభలు ఆగస్టు మాసంలో ఒంగోలు జరగనున్నాయని ఈ మహాసభల జయప్రదానికి ప్రజలు అన్ని విదాలా సహాయ సహకారాలు అందించాలని ఆయన పిలుపునిచ్చారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు అందే నాసరయ్య మాట్లాడుతూ ఈ ప్రాంతంలో తుపాకుల బసవయ్య బెల్లంకొండ వెంకటరంగం పూల సుబ్బయ్య లాంటి అనేకమంది నాయకులు ఈ ప్రాంత ప్రజల అభివృద్ధికి అనేక పోరాటాలు చేశారని దాని ఫలితమే వెలిగొండ ప్రాజెక్టు సాధించబడిందని అందుకే పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టుగా ప్రాజెక్టుకు నామకరణం చేశారని ఆయన అన్నారు. ఈ ఈ మహాసభలో నియోజకవర్గ కార్యదర్శి కె.వి రమణ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల కాలంలో గిద్దలూరు ప్రాంతంలో సిపిఐ ప్రజల పక్షాన ప్రజా సమస్యల పరిష్కారానికి అనేక పోరాటాలు చేసిందని భవిష్యత్తులో అనేక పోరాటాలకు సహాయతమవుతున్నదని ఆయన తెలియజేశారు. ఈ మహాసభ ప్రారంభ సూచికగా ఎర్రజెండాను ఈ ప్రాంత సీనియర్ నాయకులు జే. అక్కయ్య ఎగురవేశారు. ఈ మహాసభలో రిటైర్ ఇంజనీరు కోళ్ల రంగసాయి, బెల్లంకొండ సాయన్న నియోజకవర్గ సహాయ కార్యదర్శి యు. జోసెఫ్ వేల్పుల అంకయ్య, ఆర్. యోగయ్యలతో పాటు నియోజకవర్గంలోని పార్టీ సభ్యులు సానుభూతిపరులు మహిళలు అధిక సంఖ్యలో మహాసభలో పాల్గొన్నారు.

రేపు క్యాన్సర్‌పై అవగాహన, ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - పొదిలి : ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం మే 31 సందర్భంగా ప్రకాశం జిల్లా పొదిలి పట్టణం లోని ప్రభుత్వ హాస్పిటల్ నందు మార్కాపురం శాసన సభ్యులు , కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధి కమిటీ చైర్మన్ కందుల నారాయణరెడ్డి సహకారం తో , పొదిలి ప్రభుత్వ హాస్పిటల్ సూపరిటెండెంట్ డాక్టర్ టి చక్రవర్తి పర్యవేక్షణ లో ,హెచ్ సి జి - ఎం ఎన్ ఆర్ క్యాన్సర్ సెంటర్ ఒంగోలు వారి ఆధ్వర్యం లో తేది:31-05-2025 శనివారం ఉదయం 10-00 గంటల నుండి మధ్యాహ్నం 2-00 గంటల వరకు క్యాన్సర్ వ్యాధి ,లక్షణాల గురించి,నివారణ చర్యలు గురించి అవగాహన, ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం ఉద్దేశం గురించి అవగాహన కల్పిస్తూ, ఉచిత వైద్య సేవలు కూడా ఇవ్వబడునని హెచ్ సి జి- ఎం ఎన్ ఆర్ క్యాన్సర్ సెంటర్ అసోసియేట్ మేనేజర్ మార్కెటింగ్ సంద్ర పాటి ప్రభాకర్ తెలిపారు. ఈ వైద్య శిబిరం లో సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ ఆళ్ల దీప్తి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించ బడునని, ఈ వైద్య శిబిరం లో పాప్ స్మియర్ ,సి ఎ 125,పీ ఎస్ ఏ పరీక్షలను అవసరం ఉన్న వారికి ఉచితంగా చేయ బడునని, వైద్య శిబిరం నకు వచ్చే వారు ఇప్పటికే మీ వద్ద ఉన్న పాత మెడికల్ రిపోర్ట్స్ ఉన్నట్లయితే తీసుకొని రావాలని, పూర్తి వివరాలకు ఫోన్ నంబర్ 7416001416 ను సంప్రదించ వచ్చని ప్రభాకర్ ఒక ప్రకటనలో కోరారు.

తెనాలిలో దళిత యువకులపై దాడి చేసిన

ఇద్దరు సీఐలను అరెస్టు చేయాలి

మంత్రి నాదెండ్లను మంత్రివర్గం నుండి తొలగించాలి

ఒంగోలు కలెక్టరేట్ వద్ద ఆందోళనలో దళిత నేత నీలం డిమాండ్

విశాలాంధ్ర-ఒంగోలు: తెనాలిలో దళిత యువకులపై నడిరోడ్డుపై తాలిబన్ తరహా పోలీస్ దాడి జరిపించిన జనసేన రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్‌ను మంత్రివర్గం నుంచి తప్పించాలని కిరాతక తెనాలి పోలీస్ ఇన్స్పెక్టర్లు రాముల నాయక్, రమేష్ బాబులను అరెస్టు చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. తెనాలిలో ఈనెల 24వ తేదీన ఐతా నగరకు చెందిన దళిత యువకులైన హైకోర్టు న్యాయవాది మరియు మరో ఇద్దరు యువకులను తెనాలిలో జనసేన ఎమ్మెల్యేగా గెలిచి రాష్ట్ర మంత్రిగా సనాతన స్టార్ పవన్ కళ్యాణ్ రాజకీయ గురువుగా చలామణి అవుతున్న నాదెండ్ల మనోహర్ కుట్రతో తెనాలి టూ టౌన్ 3 టౌన్ సిఐలు దళితులను భయభ్రాంతులు చేయడానికి బహిరంగంగా తాలిబనుల పోలీస్ దాడి చేశారన్నారు. కొన్ని నెలల క్రితం తెనాలి ఐ తా తర్వాత ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించడానికి మంత్రి నాదెండ్ల మనోహర్ పోలీస్ మరియు మునిసిపల్ అధికారులు చేసిన కుట్రను దళితులు అడ్డుకున్నారన్నారు. ఈ క్రమంలో నాదెండ్ల మనోహర్ మూడు రోజుల పాటు జరిగిన దళితుల ఆందోళనలో ఓడిపోయి అంబేడ్కర్ విగ్రహాన్ని కొత్తది ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారన్నారు. ఈ మూడు రోజుల ఆందోళనలో తెనాలి త్రీ టౌన్ టూ టౌన్ రాములు నాయక్ మరియు రమేష్ బాబులకు మరియు దళితుల మధ్య విభేదాలు వచ్చాయి అన్నారు. అవకాశం కోసం చూస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్ చిరంజీవి అనే ఐడి పార్టీ కానిస్టేబుల్ చేత దళిత యువకులను బెదిరించి డబ్బుల కోసం డిమాండ్ చేసి తప్పుడు ఫిర్యాదు చేశారన్నారు. ఈ క్రమంలోనే రౌడీషీటర్ల పేర్లతో రెచ్చిపోయిన తెనాలి సిఐలు ఇద్దరు తెనాలి దళితులను భయభ్రాంతులు చేయడానికి లాఠీలతో ఆటవిక దాడి చేశారన్నారు. తెలుగుదేశం మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కూడా రౌడీ షీటర్ అనే అన్నారు. పోలీస్ రౌడీషీటర్ గా ఉన్నవారు కూడా ఎమ్మెల్యే ఎంపీగా పోటీ చేయడానికి అర్హులు అనే అన్నారు. ప్రస్తుత హోమ్ మంత్రి వంగలపూడి అనిత, తనపై 23 క్రిమినల్ కేసులు ఉన్నాయని వెల్లడించింది అన్నారు. గుజరాత్‌లో ముస్లిం ఊచ కోత ఘటనలో రాష్ట్ర బహిష్కరణకు గురయ్యాడన్నారు. కావున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెనాలి దళిత యువతుల ఘటనపై జనసేన తాలిబన్ పోలీస్ దాడిని విచారణ జరిపించాలని తెనాలి టూ టౌన్ 3 టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు రాములు నాయక్ మరియు రమేష్ బాబులను అరెస్టు చేయించాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ విగ్రహం నుండి ఎమ్మార్పీఎస్ మరియు మాల సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ కలెక్టరేట్ వరకు జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రావినూతల కోటి మాదిగ మాల సంఘాల జేఏసీ నాయకులు కుక్కి బిల్లి అశోక్ బాబు, కొప్పోలు ఏడుకొండలు, మరియు కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు రఘురాం లిబరేషన్ కాంగ్రెస్ జిల్లా కన్వీనర్ చిరుతోటి శోభన్ మరియు మోజెస్, యానాది సంఘ నాయకులు జీవరత్నం, మాల మహానాడు అధ్యక్షుడు, దారా అంజయ్య , కాకుమాని రవి మాదిగ మహాసభ నాయకులు దండపుడి యోహాన్ తదితరులు పాల్గొన్నారు.

పాస్ పుస్తకము మరియు ఒరిజినల్ రిజిస్టరు డాక్యుమెంట్స్ పోయినవి

యిందు మూలముగా యావన్మందికి తెలుపునదేమనగా ప్రకాశం జిల్లా కనిగిరి మండలము ఎర్రఓబనపల్లి గ్రామస్థుడున్నూ, ప్రస్తుతం గుంటూరు జిల్లా నవులూరు ఎస్.ఎస్.ఎస్. కాలనీకి చెందిన **పల్లపాటి లక్ష్మయ్య కుమారుడను శ్రీను వురఫ్ శ్రీనివాసులు** అనువారికి చెందిన భూమి అనగా ప్రకాశం జిల్లా పొదిలి సబ్ డి. కనిగిరి మండలము యడవల్లి గ్రామనకు చెందిన **సర్వే నెం 110/1 రు లోని ఎ. 5-00ట్లు న్నూ, మరియు సర్వే నెం. 101 రు లోని ఎ 3-00 ట్లు వెరశి ఎ 8-00 ట్ల** భూమికి సంబంధించిన ఒరిజినల్ రిజిస్టరు **దస్తావేజు నెం. 2064/2014** రు గా గల దాఖ్యుమెంట్, మరియు **ఖాతా నెం. 828 రు** గా గల సదరు భూమికి సంబంధించిన పాస్‌పుస్తకము, టైటిల్ డీడ్ పుస్తకము ఒరిజినల్స్ గత పది రోజుల క్రితం కనిగిరి పామూరు బస్టాండ్ సెంటర్ నందు పోయినవి. వాటి కొరకు ఎంత వెదికిననూ లభ్యముకాలేదు.

కావున సదరు ఒరిజినల్ డాక్యుమెంట్స్ ఎవరికైననూ లభించిన యెడల ఈ క్రింది ఫోన్ నెంబరుకు మరియు అడ్రస్సుకు తెలియజేసిన యెడల తగిన పారితోషికం ఇవ్వబడును

పల్లపాటి శ్రీను వురఫ్ శ్రీనివాసులు
తండ్రి లక్ష్మయ్య
నవులూరు, ఎస్.ఎస్.ఎస్. కాలనీ
గుంటూరు రూరల్, గుంటూరు జిల్లా
సెల్ : 88858 94599

యోగా శిక్షణ తరగతులు

విశాలాంధ్ర - అద్దంకి : అద్దంకి మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఉదయం కమిషనర్ రవీంద్ర యోగ శిక్షణ తరగతులను ప్రారంభించారు. యోగాసనాల వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు.యోగాతో శారీరక మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని కమిషనర్ తెలిపారు. జూన్ రెండు వరకు ఎంపిక చేసిన సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు.ట్రైనింగ్ పూర్తయిన వాళ్లు సచివాలయ పరిధిలోని ప్రజలకు యోగపై శిక్షణ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు.

రేపు పెన్షన్లు పంపిణీ

విశాలాంధ్ర - పర్చూరు : జిల్లా అధికారుల ఆదేశాల మేరకు జూన్ నెల పెన్షన్లను మే 31 శనివారం పంపిణీ చేస్తున్నట్లు ఎంపీడీవో వి.ప్రద్యుమ్న కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.జూన్ 1వ తేదీ ఆదివారం రావడంతో శనివారమే పెన్షన్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.పెన్షన్ పొందే లబ్ధిదారులందరూ ఇళ్ల వద్దనే అందుబాటులో ఉండి పెన్షన్ నగదు తీసుకోవాలని తెలిపారు.పెన్షన్లు పంపిణీ చేసే సచివాలయ సిబ్బంది సకాలంలో పెన్షన్లను పంపిణీ చేయాలని ఆదేశించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

విశాలాంధ్ర - సంతమాగులూరు : ముఖ్యమంత్రి సహాయ నిధికి సంతమాగులూరుకు చెందిన అట్లా భారతి ఎంపికైంది.రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చొరవతో ఆమెకు రూ. 1.82లక్షల నిధులు మంజూరయ్యాయి.గురువారం అందుకు సంబంధించిన చెక్కును మండల టీడీపీ నాయకులు చేవూరి వాసురెడ్డి చేతులు మీదుగా బాధిత కుటుంబ సభ్యుల సమక్షంలో అందజేశారు.భారతి కొద్ది రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు.ఈ విషయాన్ని స్థానిక నేతలు మంత్రి గొట్టిపాటి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన తన ప్రతినిధులు ద్వారా సీఎంఆర్ఎఫ్‌కు సిఫార్సు చేశారు.సీఎం కార్యాలయం వారు భారతికి చెందిన మెడికల్ రిపోర్టులు పరిశీలించి,నిధులు విడుదలకు చర్యలు తీసుకున్నారు.ఈసందర్భంగా సీఎం చంద్రబాబు,మంత్రి గొట్టిపాటిలకం బాధితురాలు,వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ఉచిత మోడల్ లాసెట్ పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - గుంటూరు వైద్యం : ఏపీ బీసీ అడ్వకేట్స్ అసోసి యేషన్ ఆధ్వర్యం లో రాష్ట్ర వ్యాప్తంగా 9వ సారి నిర్వహించనున్న ఉచిత మోడల్ లాసెట్ పోస్టర్‌ను డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూ షన్ ఎండీ బర్కత్ అలి గురువారం నగరంపాలెంలోని అయన కార్యాలయంలో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ పల్లపు కృష్ణ, బి.కోటేశ్వరరావు, గుంటూరు బార్ అసోసి యేషన్ ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు, బార్ అసోసియేషన్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ కార్యదర్శి జి.శేషగిరిరావు తో ఆవిష్కరించారు. బర్కత్ అలీ మాట్లాడుతూ లా సెట్ రాయ బోవు అభ్యర్థులకు ఈ ఉచిత మోడల్ లా సెట్ ఎంతో ఉప యోగకరమన్నారు. వివరాలకు 8297483785 నెంబర్‌ను సంప్రదించాలన్నారు. అసోసియేషన్ నాయకులు కొండవీటి శ్రీనివాసరావు, కె.వీర భాస్కర్, న్యాయవాదులు కె.నారాయణ చిన్న, జి.కోటేశ్వర రావు పాల్గొన్నారు.

ఉన్నతశ్రేణిలో ఉత్తీర్ణత అభినందనీయం

విశాలాంధ్ర - పర్చూరు : పదవ తర గతి పరీక్షలలో ఉన్నతశ్రేణిలో ఉత్తీర్ణత సాధించటం అభినందనీయమని, భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించాలని రోటరీ బేసిక్ ఎడ్యుకేషన్ లిటరసీ జోన్ చైర్మన్ తోటకూర వెంకట నారాయణ ఆకాంక్షించారు. స్థానిక రోటరీ భవన్లో గురువారం రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూర్ సెంట్రల్ ఆధ్వర్యంలో పర్చూరు,యద్దనపూడి,ఇంకొల్లు,పంగులూరు మండలాలలో 14 మంది విద్యార్థులకు ఇటీవల నిర్వహించిన 10 పరీక్షలలో మొదటి స్థానం పొందిన వారికి మెమెంటో, సర్టిఫికెట్, బ్యాగు, వాటర్ బాటిల్, పెన్లు బహూకరించి సత్కరించారు. ఆయన మాట్లాడుతూ మీరంతా కష్టపడి చదివి భవిష్యత్తులో మంచి స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. బాపట్ల జిల్లాలో మొదటి స్థానం పొందిన ఎన్.హర్షిత 596 మార్కులు సాధించినందుకు, పర్చూరు ప్రభుత్వ జూనియర్ కాలేజ్‌లో ఇంటర్ రెండవ సంవత్సరంలో 975 మార్కులు సాధించిన ఎస్.కె సమీరాను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అధ్య క్షుడు తోకల కృష్ణమోహన్, కార్యదర్శి కోమటి ఆంజనేయులు, కోశాధికారి పంబి సదానంద రెడ్డి, అసిస్టెంట్ గవర్నర్ తేళ్ల రమేష్‌చంద్ర, సభ్యులు ముదిరాజు రామ్మోహన్ రావు, పాబోలు ఉదయ భాస్కర్, పాబోలు వెంకటేశ్వర్లు, గడ్డిపాటి శ్రీనివాసరావు, కె.ఎస్.ఆర్.కె ప్రసాద్, నాగబైరు శ్రీనివాసరావు, కోట శ్రీనివాసరావు, ముప్పంగి వెంకట సుబ్బయ్య, వివిధ పాఠశాలల విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

రేపు దేశమ్మతల్లి ఆలయ వార్షికోత్సవం

విశాలాంధ్ర - సంతమాగులూరు : ఏల్చూరులో కొలువుదీరిన గ్రామదేవత శ్రీ దేశమ్మతల్లి ఆలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు ఈనెల 31న అంగరంగవైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ గురువారం ప్రకటనలో తెలిపారు. శ్రీ పినపాటి లక్ష్మీనారాయణ శాస్త్రి, ఆయన శిష్య బృందం ఆధ్వర్యంలో గణపతి పూజ,మండపారాధన,పుణ్యాహ వచనం,చండీ హోమం ఏర్పాటు చేసినట్లు చెప్పారు.అలాగే ఆలయ పూజారి డాక్టర్ వినుకొండ సత్యవరప్రసాద్ అర్చకత్వంలో అమ్మవారికి వేకువజామున నుంచే పంచామృతాభిషేకాలు,పట్టువస్త్రాలు సమర్పణ,విశేష అలంకరణ వంటి ప్రత్యేక పూజా క్రతువుని జరపనున్నట్లు పేర్కొన్నారు.ఈసందర్భంగా ఆలయ కమిటీ వారు భక్తులకు, గ్రామ ప్రజలకు తీర్థప్రసాదాలు వితరణతో పాటు భారీ అన్నసంతర్పణ ఏర్పాటు చేసినట్లు చెప్పారు.రాత్రికి దేశమ్మతల్లి ఉత్సవ విగ్రహాలకు గ్రామోత్సవం చేపడతామని తెలిపారు. ఈ వేడుకల్లో ఆశేషమైన భక్తజనం, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని, అమ్మవారి దివ్య ఆశీస్సులు,అనుగ్రహం పొందాలని విజ్ఞప్తి చేశారు.

మహానాడులో తెలుగు తమ్ముళ్ల సందడి

విశాలాంధ్ర - యద్దనపూడి : తెలుగుదేశం పార్టీ కడపలో జరుగుతున్న మహానాడు కార్యక్రమంలో మండలంలోని అనంతవరం,పోలూరు గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు పాల్గొన్నారు.మహానాడులో పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు,విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్‌ను కలుసుకొని వారితో పాటు కార్యక్రమాలను తిలకించారు.మహానాడుతో పాటు ఒంటిమిట్ట రాముల వారి దేవాలయం,కడప దర్గాను సందర్శించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుదే తారక రామారావు,కొరటాల వంశీకృష్ణ, గుదే వెంకటేశ్వరరావు,పోపూరి సాంబశివరావు, పోపూరి హనుమంతరావు, రాయపాటి శ్రీకాంత్ తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

రామకూరు, కొండ మంజులూరులో గ్రామసభ

విశాలాంధ్ర - జె.పంగులూరు : మండల పరిధిలోని కొండమంజులూరు, రామకూరు గ్రామ పంచాయతీలలో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర గ్రామ సభ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటి నుండి తడి చెత్త,పొడి చెత్త వేరు చేసే విధానం గురించి,పీఎం సూర్య ఘర్,యోగ ఆంధ్ర గురించి అవగాహన కల్పించారు. ఈ గ్రామసభలలో గ్రామ సర్పంచ్, డిప్యూటీ ఎం.పి.డి.ఓ. కె.సుమంత్ పాల్గొని పీఎం సూర్య ఘర్ పథకం ప్రజలు అందరికి బాగా ఉపయోగపడే మంచి పథకం అని,దీనివల్ల కరెంట్ బిల్లులు కట్టపని ఉండదని ఇంకా మిరే కరెంట్ ప్రభుత్వానికి అమ్మి డబ్బులు సంపాదించవచ్చున్నారు. గ్రామ కార్యదర్శులు, వెలుగు సిబ్బంది,సచివాలయం సిబ్బంది,ఆశ,అంగన్వాడి కార్యకర్తలు,గ్రామస్థులు పాల్గొన్నారు.

పించన్లు పంపిణీకి ఆదేశం

విశాలాంధ్ర - సంతమాగులూరు : జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జూన్ నెల తాలూకా పింఛన్లను ఈనెల 31న శనివారం పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీవో జ్యోతిర్మయి గురువారం ప్రకటనలో తెలిపారు.జూన్ 1న ఆదివారం కావడంతో ముందు రోజు శనివారమే అన్ని రకాల పింఛన్లను గ్రామ,వార్డు సచివాలయం సిబ్బంది ద్వారా ఇళ్ల వద్దనే అందజేయనున్నట్లు చెప్పారు.అర్హులైన లబ్ధిదారులు తమ ఉద్యోగ సిబ్బందికి అందుబాటులో ఉండి,పెన్షన్ నగదు తీసుకోవాలని సూచించారు.అనివార్య కారణాల వల్ల మే 31న పింఛన్ తీసుకోలేకపోతే తిరిగి జూన్ 2వ తేదీన ఆయా గ్రామ సచివాలయాల్లో అందుకోవచ్చని చెప్పారు.తొలిరోజే నూరుశాతం పెన్షన్లు పంపిణీ చేసేందుకు సచివాలయ ఉద్యోగులు కృషి చేయాలని ఆదేశించారు.అదే విధంగా లబ్ధిదారులకు పింఛన్ నగదు పంపిణీ విషయంలో సిబ్బంది ఎవరైనా అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

31వ తేదీనే పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర - నిజాంపట్నం : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఈ నెల 31వ తేదీన పంపిణీ చేస్తారని ఎంపీడీవో ఎన్.నాగలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 1వ తేదీ ఆదివారం కావటంతో ఒక రోజు ముందుగానే అనగా 31వ తేదీ శనివారం ఉదయం 6.30 గంటల నుంచి సచివాలయం సిబ్బంది ద్వారా పింఛన్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.కావున పెన్షన్ లబ్ధిదారులు అందరూ ఆ రోజున తమ ఇళ్ల వద్ద అందుబాటులో ఉండి పింఛన్ నగదును తీసుకోవాలని ఎంపీడీవో సూచించారు.

రేపు పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర-దుగ్గి: ఎన్టీఆర్ భరోసా మే నెల పెన్షన్ పంపిణీ ఈనెల 31నే ఉంటుందని ఎంపీడీఓ శివప్రసాద్ గురువారం తెలిపారు. జూన్ 1వ తారీకు ఆదివారం సెలవు కావడంతో ఒకరోజు ముందుగానే పంపిణీ చేస్తారని,పెన్షన్ నగదు 30న సచివాలయాల బ్యాంకు ఖాతాలలో ప్రభుత్వం జమ చేస్తుందని పేర్కొన్నారు.

పంట సాగు హక్కు పత్రంతో లాభాలు

విశాలాంధ్ర - చెరుకుపల్లి : ప్రభుత్వం రైతులకు అందించే సబ్సిడీపై విత్తనాలు,వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు, పంట భీమా, గిట్టుబాటు ధర తదితర పథకాలు కౌలు రైతులకు కూడా వర్తించాలంటే తప్పనిసరిగా పంట సాగు హక్కు పత్రాన్ని కలిగి ఉండాలని మండల వ్యవసాయ అధికారి టి.బాలాజీ గంగాధర్ అన్నారు.తద్వారా వ్యవసాయానికి సంబంధించిన రుణాలను కూడా బ్యాంకు ద్వారా పొందే అవకాశం ఉంటుందన్నారు. మండల పరిధిలోని కౌలు రైతులు సంబంధిత పత్రాలతో గ్రామ రెవెన్యూ అధికారిని కానీ రైతు సేవా కేంద్రంలోని వ్యవసాయ సహాయకులను గాని కలిసి గుర్తింపు కార్డు పొందాలన్నారు.

వాహన చోదకులు హెల్మెట్ ధరించాలి

విశాలాంధ్ర - అద్దంకి : ద్విచక్ర వాహన చోదకులు వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అద్దంకి సీఐ ఆరాధ్యుల సుబ్బరాజు వాహనదారులకు సూచించారు.గురువారం అద్దంకిలో ద్విచక్ర వాహన చోదకులకు హెల్మెట్ వల్ల జరిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించారు.ప్రమాదాలు జరిగినప్పుడు హెల్మెట్ ఉంటే ప్రాణాపాయం నుంచి బయటపడవచ్చున్నారు.హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే జరిమానాలు విధిస్తామన్నారు.

యోగాతో మానసిక ప్రశాంతత

విశాలాంధ్ర - సంతమాగులూరు : ప్రతిఒక్కరూ తమ దినచర్యలో భాగంగా యోగాసనాల సాధనపై దృష్టి సారించాలని గ్రంథపాలకుడు బాదం విజయభాస్కర్ రెడ్డి విద్యార్థులకు సూచించారు.సంతమాగులూరు శాఖ గ్రంథాలయంలో 27వ రోజు గురువారం వేసవి విజ్ఞాన శిబిరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా బాలబాలికలతో యోగా,ఇతరత్రా పుస్తకాలు పఠనం చేయించారు. యోగా చేయడం ద్వారా ఒత్తిడి దరిచేరదని, మనసు ఏకాగ్రత పెరుగుతుందన్నారు.అంతేకాకుండా వ్యాధుల బారినుంచి కొంతమేర ఉపశమనం కలుగుతుందన్నారు. యోగాసనాల ప్రాముఖ్యత గురించి అనేకమంది శిక్షకులు సామాజిక మాధ్యమాల ద్వారా అవగాహన కల్పిస్తున్నారు. ఈ అవకాశాలు అందిపుచ్చుకుని,యోగా సాధనకు శిక్షకుల సూచనలు,సలహాలు పాటిస్తూ కసరత్తు చేయాలని చెప్పారు.

గ్రేడ్-1 మున్సిపాలిటీగా నరసరావుపేట

విశాలాంధ్ర - నరసరావుపేట : ఆంధ్రప్రదేశ్‌లో పలు నగర పంచాయ తీలు, మున్సిపాలిటీల స్థాయిని పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నగర పంచాయతీలుగా ఉన్న గిద్దలూరు, ఎర్రగుంట్లను గ్రేడ్ 2 మున్సి పాలిటీలుగా, నరసరావుపేట, ఎమ్మిగనూరు మున్సిపాలిటీలను గ్రేడ్ 1 మున్సి పాలిటీలుగా స్థాయి పెంచుతూ ఆదేశాలు జారీ అయ్యాయి. తక్షణమే ఈ మార్పులు అమల్లోకి వస్తాయని పేర్కొంటూ పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేష్ కుమార్ నోటిఫికేషన్లు జారీ చేశారు.

గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని పూరి మెట్లగ్రామానికి చెందిన వైయస్సార్ సిపి నాయకులు కనుకు దశరథరామిరెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి వైయస్సార్ సిపి జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి గురువారం హాజరైనారు. ఈ సందర్భంగా నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని నూతన గృహప్రవేశాన్ని ప్రారంభించారు. కుటుంబ సభ్యులకు నూతన గృహప్రవేశ శుభాకాంక్షలు తెలిపారు .అదేవిధంగా ఉలగల్లు, పసుపుగల్లు, సింగనపాలెం గ్రామాలలో, అనారోగ్యం పాలైన వారిని, ప్రమాదంలో గాయపడిన వారిని, పార్టీ కార్యకర్తలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సీపీ మండల అధ్యక్షుడు చింతా శ్రీనివాస్ రెడ్డి, జడ్పిటిసి తాతపూడి మోజేష్ రత్నం రాజు, రాష్ట్ర వైసీపీ సంయుక్త కార్యదర్శి సుంకర బ్రహ్మానంద రెడ్డి, వైయస్సార్ సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి సూది దేవర అంజయ్య, వైఎస్ఆర్సిపి దర్శి నియోజకవర్గ రైతు అధ్యక్షుడు బంకా నాగిరెడ్డి, పాలడుగు చిరంజీవి, మాజీ సర్పంచ్ గొంది వెంకట అప్పారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రేపు పెన్షన్ల పంపిణీ

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మండలంలోని అన్ని సచివాలయం లలోని సిబ్బంది ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లను పంపిణీ చేయనున్నట్టు ఎంపీడీవో డి. సురేష్ బాబు తెలిపారు. ఇందులో భాగంగా 30వ తేదీని పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బందిని ఆయా బ్యాంకుల్లో నగదును డ్రా చేసుకొని ఉండాలని అన్నారు. మండలంలో 6643 ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లకు గాను రెండు కోట్ల 85 లక్షల 91 వేల 500 రూపాయలను ఈ మేరకు లబ్ధిదారులకు పంపిణీ చేస్తారని అన్నారు. జూన్ 1వ తేదీ ఆదివారం సెలవు కాబట్టి రెండో తేదీ సాయంత్రం వరకు ఈ పెన్షన్లను లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నారు. లబ్ధిదారులు ఈ నెల 31వ తేదీ ఉదయం నుండి వారి గృహముల వద్ద సచివాలయం సిబ్బందికి అందుబాటులో ఉండాలని కోరారు.

4న మెగా యోగా: కమిషనర్

విశాలాంధ్ర - గుంటూరు కలెక్టరేట్ : అంతర్జాతీయ యోగా దినోత్సవం(జూన్ 21) సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన యోగాంధ్ర 2025లో భాగంగా గుంటూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జూన్ 4వ తేదీ ఉదయం స్థానిక ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియం ఎదురు రోడ్(యోగా రోడ్)లో నగర ప్రజలు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం, స్వచ్ఛంద సంస్థలు, స్టేక్ హోల్డర్స్‌తో కలిసి మెగా యోగా కార్యక్రమం చేపట్టనున్నామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 21 నుంచి జూన్ 21 వరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర 2025లో గుంటూరు నగర ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొనేలా వార్డు సచి వాలయ కార్యదర్శుల ద్వారా అవగాహన కల్గించడానికి ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఆసక్తి కలవారుయోగాంధ్ర వెబ్ సైట్ ద్వారా తమ వివరాలు నమోదు చేసుకోవచ్చని చెప్పారు.

పర్యావరణాన్ని కాపాడుతూ పరిశ్రమలను నడుపుకోవాలి: కలెక్టర్

విశాలాంధ్ర - బాపట్ల : పర్యావరణాన్ని కాపాడుతూ పరిశ్రమలను నడుపుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి సూచించారు .గురువారం స్థానిక కలెక్టరేట్లో ఆక్వా పరిశ్రమలు, రిసార్ట్స్ యజమానులు,హోటల్ యజమానులతో పర్యావరణ పరిరక్షణపై తీసుకోవాల్సిన చర్లపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆక్వా పరిశ్రమల్లో విడుదల చేసిన వ్యర్థ పదార్థాలను నిల్వ చేయడానికి తప్పనిసరిగా అర ఎకరా భూమిని కేటాయించాలని ఆయన చెప్పారు.ఆక్వా పరిశ్రమల్లో విడుదల చేసిన వ్యర్థపదార్థాలను పంటకాలువలలోకి విడుదల చేయకుండా కట్టడి చేయాలని ఆయన చెప్పారు.ఇరిగేషన్ వనరులు దెబ్బతినకుండా పర్యావరణాన్ని కాపాడాలని యజమానులను కలెక్టర్ కోరారు.రొయ్య ప్రాసెసింగ్ యూనిట్లు ప్రభుత్వం ఆదేశాలను పాటించాలని యాజమాన్యానికి ఆయన చెప్పారు.రొయ్య ప్రాసెసింగ్ యూనిట్లు 45 రోజుల్లోగా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు.జిల్లాలో ఆక్వా యాచరీలు 20 ఉన్నాయని,వీటిలో ఏడు ఆక్వా హేచరీలకు లైసెన్స్ లేవని అన్నారు.లైసెన్సులు లేని హేచరీలు నెలరోజుల్లోగా లైసెన్సులు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో రిసార్ట్స్ యజమానులు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి గాజు ప్లేట్లను,గాజు బాటిల్స్ వినియోగించాలని ఆయన చెప్పారు.జిల్లాలో రిసార్ట్స్ యజమానులు కోస్టల్ రెగ్యులేషన్ చట్టానికి లోబడి నిర్మాణాలు చేపట్టాలని ఆయన చెప్పారు.రిసార్ట్స్ యజమానులు పర్యాటకులకు మంచి అనుభూతి ఇచ్చే విధంగా సేవలు అందించాలని ఆయన చెప్పారు.రిసార్ట్స్ యజమానులు పర్యాటకులకు సముద్రంలోకి ఈతకు వెళ్లే సమయంలో సూచనల బోర్డులను తప్పనిసరిగా ఇవ్వాలని ఆయన చెప్పారు.పర్యాటకులను ఉత్సాహపరిచే విధంగా ప్లాస్టిక్ ఫ్రీ బోర్డులను రిసెప్షన్లో ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు.జిల్లా పంచాయతీ అధికారి,మత్స్య శాఖ జెడి,జిల్లాపర్యాటక శాఖఅధికారి,పొల్యూషన్ బోర్డ్ అధికారులు పరిశ్రమలను, రిసార్ట్సను,హోటళ్లను జాయింట్ ఇన్స్పెక్షన్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, గ్రామీణ నీటి సరఫరాశాఖ ఎస్ఈ అనంతరాజు,జిల్లా పరిశ్రమలశాఖ మేనేజర్ రామకృష్ణ,పొల్యూషన్ బోర్డ్ ఇ.ఇ రాఘవరెడ్డి,బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా,చీరాల రెవిన్యూ డివిజన్ అధికారి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఏషియన్ అడ్మిరబుల్ అచీవర్స్‌లో మధుసూదన్‌కు స్థానం

విశాలాంధ్ర-మార్కాపురం: గిన్నిస్ బుక్‌తో సమానమైన ఏషియన్ అడ్మిరబుల్ అచీవర్స్ బుక్‌లో మార్కాపురం పట్టణానికి చెందిన డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ శాస్త్రికి స్థానం దక్కింది. సంబంధించిన పత్రాలను అందుకున్న ఆయన అవార్డు వివరాలను విలేకరులకు వెల్లడించారు. ఆసియా ఖండంలో విశిష్ట సేవలు, అత్యంత ప్రతిభ కనపరి చిన వారి విశేషాలను ఈ బుక్ ప్రచురిస్తుంది. బుక్ మొత్తం 498 మంది వివరాలు ఉండగా అందులో 13వ వాల్యూంలో మధుసూదన్ శాస్త్రి వివరాలు నమోదు చేశారు. 1980 నుంచి న్యూఢిల్లీకి చెందిన రవి భూషన్ ఏషియన్ అడ్మిరబుల్ అచీవర్స్ బుక్ ప్రచురిస్తున్నారు. ఈ పుస్తకంలో మధు సూదన్ తండ్రి వేణుగోపాల కృష్ణమూర్తి 1988లో చోటు సంపాదించడం విశేషం. ఈ సందర్భంగా ఆయనను ప్రముఖ ఆధ్యాత్మికవేత్త గోపాలుని హరిహరరావు, విశ్రాంత విద్యాశాఖ ఆర్జేడీ డాక్టర్ అన్నపురెడ్డి వీరారెడ్డి, జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం చంద్రశేఖరరెడ్డి తదితరులు అభినందించారు.

కూలీలకు కనీస వేతనం కల్పించాలి

విశాలాంధ్ర-సంతనూతలపాడు : స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు గురువారం ఎంపీడీవో డి. సురేష్ బాబు అధ్యక్షతన మండల స్థాయి ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందితో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో సురేష్ బాబు మాట్లాడుతూ కూలీలందరికి పనులు చూపించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఫారం ఫండ్స్ వర్క్స్ వేగవంతానికి చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాబావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని పండ్ల తోటలు పెంపకంపై రైతులను ప్రోత్సహించి పనులను గుర్తించాలన్నారు. ఉపాధి కూలీలకు కనీస వేతనం వచ్చేలా కొలతలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్ఆర్ఈజీఎస్ ఏ పీ ఓ వాసంతి ఎన్ఆర్ఈజీఎస్ హార్టికల్చరల్ వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

పొదిలిలో ఆక్రమణల తొలగింపు కార్యక్రమం ప్రారంభం

విశాలాంధ్ర - పొదిలి : పొదిలి పురపాలక సంఘం పరిధిలోని పెద్ద బస్టాండు నుంచి చిన్న బస్టాండు వరకు మురుగు కాల్వలపై ఉన్న ఆక్రమణలను తొలగించే కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ కెయల్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో గురువారం నాడు ప్రారంభించారు. మురుగు కాల్వలపై అనధికారంగా నిర్మించిన షెడ్లు, దుకాణాలు మరియు ఇతర నిర్మాణాలను డోజర్లతో తొలగించడం జరిగింది. ఈ చర్య వలన మురుగునీటి ప్రవాహానికి అడ్డంకులు తొలగి, నగరంలో స్వచ్ఛతా పరిస్థితులు మెరుగుపడతాయని అధికారులు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ కెయల్ నారాయణరెడ్డి మాట్లాడుతూ "మురుగు కాల్వలు రోడ్లు ఆక్రమించబడటం వలన అనేక సమస్యలు ఏర్పడతాయని అందుకే ఈ ఆక్రమణలను కఠినంగా తొలగిస్తున్నామని, ఇలాంటి చర్యలు భవిష్యత్తులో కూడా కొనసాగించబడతాయని అన్నారు. ఈ కార్యక్రమానికి స్థానికులు సహకరించగా, ఆక్రమణలు తొలగించడంపై సాధారణ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. పొదిలి పురపాలక సంఘం ఇకపై ఇలాంటి ఆక్రమణలను చేపట్టంపై కఠిన నిఘా ఉంచాలని, పొదిలి ని కొత్త తరహాగా చూడాలని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సైబర్ సెక్యూరిటీపై శిక్షణ

విశాలాంధ్ర - మంగళగిరి : మంగళగిరి రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఢిల్లీ ఫౌండేషన్ ఫర్ ఎంఎస్ఎంఈ క్లస్టర్, సింగపూర్ ఏషియా ఫౌండేషన్, రామచంద్రపురం త్రిపాటి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో గురు వారం సైబర్ సెక్యూరిటీ శిక్షణ వర్క్ షాప్ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా అర్బన్ సీఐ డి.వినోద్ కుమార్, జిల్లా స్వర్ణకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పారేపల్లి మహేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అర్బన్ సీఐ వినోద్ కుమార్ మాట్లాడారు. సమాజంలో సైబర్ నేరాలు పెరుగు తున్న నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సైబర్ నేరాలపై విపరీతంగా అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపడుతు న్నాయన్నారు. ఇంటి దగ్గర నుంచి డబ్బులు సంపాదిం చవచ్చు, ఆన్‌లైన్ ట్రేడింగ్ చేయమని వచ్చే లింకులను నమ్మ వద్దన్నారు. ఆన్‌లైన్ లింకుల నుంచి సాధ్యమైనంత వరకు తప్పించుకోవాలన్నారు. జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్య క్షులు పారేపల్లి మాట్లాడుతూ సైబర్ మోసాలకు ఎక్కువగా గురయ్యేది స్వర్ణకారులేనన్నారు. స్వర్ణకారులకు అవగాహన కల్పించి, శిక్షణ ఇచ్చేందుకు ముందుకొచ్చిన సంస్థల నిర్వా హకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్య క్రమంలో ఎంఎస్ఎమ్ఈ ఫౌండేషన్ స్టేట్ కోఆర్డినేటర్ పి.శ్రీని బాబు, జిల్లా ట్రైనర్ కె.రమేష్ బాబు, త్రిపాఠి సొసైటీ కార్యదర్శి కొప్పుశెట్టి త్రిపాఠి, కోశాధికారి పారేపల్లి నారా యణ రాహుల్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు జంజనం వరప్రసాద్, నగేష్, నారాయణ, ఆళ్ల శివాజీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్క్ షాప్‌లో శిక్షణ పొందు తున్న వారికి జిల్లా పోలీస్ శాఖ రూపొందించిన సైబర్ నేరా లపై తెలియని ఏపీకే ఫైళ్లను ఎప్పుడు ఇన్‌స్టాల్ చేయవద్దు అనే నినాదంతో కూడిన సైబర్ సెక్యూరిటీ, 1930 టోల్ ఫ్రీ నెంబర్‌తో కూడిన అవగాహన ప్లకార్డులను పంపిణీ చేశారు.

178వ రోజుకు చేరిన దీక్షలు

విశాలాంధ్ర - తాడేపల్లి : తమకు న్యాయంగా రావలసిన బకాయిల కోసం ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు గురువారం నాటికి 178వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను సీఐటీయూ నాయకులు వేముల దుర్గారావు, యూనియన్ నాయకులు బి.సూర్యప్ర కాష్, పి.అంకయ్య, కె.స్టీవెన్ ప్రారంభించారు. ఈ దీక్షలో ఎం.పిచ్చయ్య, కె.అగ్గయ్య, ఎం.గురవయ్య, డి.నాగేశ్వర రావు, ఎం.సుబ్బారావు కూర్చున్నారు. ఈ సందర్భంగా సీఐ టీయూ నాయకులు దుర్గారావు మాట్లాడుతూ ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ అక్రమ లాకౌట్ శుక్రవారం నాటికి 32 ఏళ్లు పూర్త యిందని ఆందోళనతో పాటు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కాలంలో 150మంది కార్మికులు అర్ధాకలితో ప్రాణాలు కోల్పోయారని, యాజమాన్యం, పాలకులు చేసిన హత్యల గానే భావించాల్సి ఉంటుందని హెచ్చరించారు. కేంద్రంలో, రాష్ట్రంలో అధికారం వెలగబెట్టిన అనేక పాలక పార్టీలు అధికారం చాలాయించిన, ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ సమస్య పరిష్కారానికి నోచుకోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభు త్వాల ఎజెండా కార్పొరేట్, బడా పెట్టుబడి దారుల పక్షాన నిలబడటమే లక్ష్యంగా పెట్టుకున్నారని విమర్శించారు. నేడు జరిగే నిరసన కార్యక్రమాల్లో(బ్లాక్ డే) కార్మికులు, ఇతర కార్మిక సంఘాల పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

పంట కాల్వల పూడికతీత,మరమ్మతు పనులను వేగంగా పూర్తి చేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర - కర్లపాలెం : పంట కాల్వల పూడికతీత, మరమ్మతు పనులను వేగంగా పూర్తి చేయాలని జల వనరుల శాఖ ఇంజినీర్లను జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ఆదేశించారు. మండలంలో కలెక్టర్ వెంకట మురళి గురువారం విస్తృతంగా పర్యటించారు. రూ.12 లక్షలతో తిమ్మరాజు కాల్వ మరమ్మతు పనులకు జిల్లా కలెక్టర్ భూమి పూజ చేసి ప్రారంభించారు. కాల్వల పూడికతీత పనులను పరిశీలించారు. దమ్మన్న వారిపాలెంలోని చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రాన్ని పరిశీలించారు. వ్యవసాయ రంగంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని కలెక్టర్ చెప్పారు.రైతుల పక్షపాతి ప్రభుత్వంగా రైతుల వెంట నిలిచిందన్నారు.రైతులకు మేలు చేయడమే లక్ష్యంతో పంట కాల్వల పూడికతీత,మరమ్మతు పనులను చేపట్టిం దన్నారు. వ్యవసాయ రంగంపై ఆధారపడిన బాపట్ల జిల్లాలో పంట కాల్వలను ఎప్పటికప్పుడు పూడిక తీత పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆయకట్టు భూములన్నింటికీ సాగునీరు చేరేలా అధికారులు ప్రణాళి కాబద్ధంగా పనిచేయాలన్నారు.కాల్వలలో నీరు సజావుగా దిగువ ప్రాంతాలకు వెళ్తే రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు.ఈ విషయాలను అధికారులు పరిగణనలోకి తీసుకోవాలన్నారు.కృష్ణ పశ్చిమ డెల్టా పరిధిలోని పంటకాల్వల మరమ్మతులకు నిధులు విడుదల చేసిందన్నారు.బాపట్ల జిల్లాలోని కాల్వలపై 454 పనులు గుర్తించి ప్రతిపాదనల పంపగా ప్రభుత్వం రూ.12.59 కోట్లు నిధులను విడుదల చేసిందన్నారు.వాటితో జిల్లా వ్యాప్తంగా మరమ్మతు పనులు మొదలయ్యాయన్నారు. తిమ్మరాజుపాలెం గ్రామానికి వెళ్లే పంట కాలువ 10 కిలోమీటర్ల మేర మరమ్మతు పనులు ప్రారంభం అయ్యాయన్నారు.వర్షాలు రాకమునుపే, చేపట్టిన పనులన్నిటిని పూర్తిచేయాలని జల వనరుల శాఖ ఇంజినీరింగ్ అధికారులకు ఆయన సూచించారు.గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ వెంకట మురళి చెప్పారు. భావితరాల కొరకు పర్యావరణాన్ని కాపాడాలని,పర్యావరణ పరిరక్షణతోనే ప్రజల ఆరోగ్యం పదిలంగా ఉంటుందన్నారు. ఆ గ్రామంలో చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.350 గృహాల నుంచి వెలువడే చెత్తను గ్రామం వెలుపల డంపింగ్ చేయడంపై అధికారులను ప్రశ్నించారు. ఆ గ్రామానికి ఇద్దరు క్లాప్ మిత్రులు ఉండడం ఏమిటని,జనాభా సంఖ్యను బట్టి క్లాప్ మిత్రులను ఏర్పాటు చేసుకోవాలని డిపిఓకి సూచించారు. ఏ గ్రామంలోనైనా చెత్త దిబ్బలు కనిపించరాదన్నారు.చెత్తను కాల్చివేయడం ద్వారా పర్యావరణానికి హాని కలుగుతుందన్నారు.పరిసరాలలో పరిశుభ్రత లోపిస్తే ప్రజలు రోగాల భారిన పడతారన్నారు.ప్రతి ఇంటి వద్దనే ప్రజలు పొడి చెత్త,తడి చెత్త ను వేరుపరిచేలా అవగాహన కల్పించాలన్నారు.ప్లాస్టిక్ వ్యర్థాలు వేరుగా, ఇనుము వంటి లోహాలు వేరుగా,గాజు పదార్థాలు వేరుగా,భూమిలో కూలి పోయే పదార్థాలను వేరు చేసి చెత్త కుండిలో వేయాలన్నారు. కుళ్లిపోయే పదార్థాలను చెత్త సంపద కేంద్రంలో వేరుపరచి సంపద సృష్టికి సహకరించాలన్నారు.తద్వారా పర్యావరణానికి ఎలాంటి హాని ఉండదనే విషయాలను గ్రామస్తులకు వివరించాలన్నారు. ప్లాస్టిక్ ఉద్గారాలను వేరుచేసి విక్రయించుకునే పద్ధతులపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.పారిశుద్ధ్య కార్యక్రమాలలో అధికారులు నిర్లిప్తంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు.అధికారులు ఛాలెంజ్‌గా పనిచేయాలని సూచించారు. దుకాణాల వద్ద ప్లాస్టిక్ సంచుల వాడకాన్ని నియంత్రించుకోవాలన్నారు.తదుపరి పర్యటనలో అధికారుల పద్ధతి మారకపోతే క్రమశిక్షణ చర్యలు ఉంటాయన్నారు.ఆయన వెంట జలవనరుల శాఖ ఎస్ఈ వెంకటరత్నం,డిపిఓ ప్రభాకర్,బాపట్ల ఇంచార్జి ఆర్డీవో లవన్న,డిఈ జాకిర్,ఎండిఓ ఏ.శ్రీనివాసరావు,తహసిల్దార్ సుందరమ్మ తదితరులు ఉన్నారు.

మిద్దెపై తోటల పెంపకం గురించి అవగాహన

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాపట్ల వ్యవసాయ కళాశాల ఉద్యాన విభాగం అధ్వర్యంలో కంకటపాలెం గ్రామంలో మహిళ రైతులకు మిద్దెతోటల పెంపకంపై అవగాహన కార్యక్రమాని వ్యవసాయ కళాశాల ఉద్యాన విభాగం ప్రొపెసర్ డాక్టర్ వి.శ్రీలత నిర్వహించారు. దైనందిన ఆహారంలో సమతుల్యో పోషకాలను అందించడంలో కూరగాయల ప్రాముఖ్యతను వివరించారు. మిద్దెల మీద పెంచు కోదగిన కూరగాయలు,ఔషధ మొక్కలు,కుండీలు పెంచుకోదగిన పండ్ల మొక్కల సాగు విధానాన్ని వివరించారు.పురుగు మందుల అవశేషాలు లేకుండ సేంద్రీయ పద్ధతిలో కూరగాయల సస్యరక్షణ వివరాలను వివరించారు.కూరగాయల పెంపకం పిల్లలలో మానసిక ఉల్లాసం,శారీరక వ్యాయామం అందించడంలో పాటు,హీరగాయల ఖర్చును తగ్గించి,తద్వారా సంద్రీయ కూరగాయలను కుటుంబానికి అందించగలం అన్నారు.ఈ కార్యక్రమం అనంతరం డ్రాగన్ ఫ్రూట్ మొక్కలు,నారు పెంచుకొనేందుకు ప్రోట్రైస్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ జి.స్నేహ లీల,డాక్టర్ సుశీల,డాక్టర్ యం.లక్ష్మి మాధురి,డాక్టర్ అపర్ణ, కంకటపాలెం గ్రామ మహిళ రైతులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : పట్టణంలోని ఆంజనేయస్వామి గుడి వద్ద గురువారం పట్టణ ఎస్సై చంద్రావతి, వాహనాల తనిఖీలు చేశారు. వాహనదారులకు కొన్ని సూచనలను సూచించారు. పట్టణంలో మైనర్లు ఎక్కువగా వాహనాలు నడపడం వల్ల ఎక్కువగా యాక్సిడెంట్ కు కారణం అవుతున్నారు. వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాన్ని నడపాలని అలాగే డ్రైవింగ్ లైసెన్స్ వాహన పత్రాలు వాహనంలో ఉంచుకోవాలని తెలిపారు. పట్టణంలో కొన్ని వాహన తనిఖీ చేయగా డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి అపరాధ రుసుము విధిస్తూ, మరోసారి డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పట్టణంలో ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలన్నారు.

బొలెరో క్యాంపర్ వాహనాలు ప్రారంభం

విశాలాంధ్ర- గుంటూరు వైద్యం : మంగళగిరి రోడ్డులో ఉన్న పయనీర్ ఆటో వరల్డ్ షోరూంలో మొబైల్ పెట్రోలింగ్ కోసం ఉపయో గించే నాలుగు బొలెరో క్యాంపర్ వాహనాలను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గుంటూరు రీజియన్-1 రీజ నల్ మేనేజర్ ఎం.కిషోర్ కుమార్ గురువారం లాంఛనంగా ప్రారంబించారు. ఈ సందర్భంగా కిషోర్ కుమార్ మాట్లాడుతూ ఈ నాలుగు వాహనాల కొను గోలు నిమిత్తం అరండల్‌పేట ఎస్ఎంఈ బ్రాంచి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నంది ఇన్వెస్టిగేషన్ అండ్ సెక్యూరిటీ సర్వీసెస్‌కు రూ.40 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. నంది ఇన్వెస్టిగేషన్ అండ్ సెక్యూరిటీ సర్వీసెస్ మేనేజింగ్ పార్టనర్ కాళహస్తి సత్యన్నారాయణ మాట్లాడుతూ మొబైల్ పెట్రోలింగ్ సేవలు అందించేందుకు త్వరలో ఈ నాలుగు వాహనాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.

కొత్త పెన్షన్లు మంజూరు చేయాలి

విశాలాంధ్ర - చెరుకుపల్లి : రాష్ట్రంలో అర్హత గల పేదలకు, వికలాంగులకు నూతన పెన్షన్లను వెంటనే మంజూరు చేయాలని సంచార జాతులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా వైఎస్ఆర్సిపి దివ్యాంగుల విభాగం అధ్యక్షులు చల్లా రామయ్య అన్నారు. గురువారం స్థానిక వైఎస్ఆర్సిపి క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ ఈవూరు గణేష్ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం 50 సంవత్సరాలు నిండిన బిసి కులాల వారికి అర్హత గల వికలాంగులకు ఒంటరి మహిళలకు అన్ని వర్గాలలోని వృద్ధులకు నూతన పెన్షన్లు వెంటనే ఇస్తామని హామీ ఇచ్చి ప్రభుత్వాన్ని స్థాపించి సంవత్సరం కావస్తున్నప్పటికీ ఇంతవరకు కొత్త పెన్షన్ల ఊసే ఎత్తటం లేదన్నారు. అమరావతి రాజధాని అభివృద్ధి ముసుగులో ప్రజలకు ఇచ్చిన సంక్షేమ పథకాల హామీలను గాలికి వదిలేసి మాయమాటలతో కాలయా పన చేస్తున్నారన్నారు.గత ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పార్టీలు చూడకుండా వాలంటీర్ల ద్వారా దర ఖాస్తు చేసుకున్న వారికి పెన్షన్లు వెంటనే మంజూరు చేశారని గుర్తు చేశారు.ఎన్నికలలో సూపర్ సిక్స్ హామీలను ఇంతవరకు ఏ ఒక్క పథకాన్ని సక్రమంగా అమలు చేయలేదన్నారు. ప్రజలు ఇప్పటికే ఈ ప్రభుత్వంపై అసంతృప్తితో ఉన్నారని రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వానికి ఘోర పరాభవం తప్పదన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ యార్లగడ్డ మదన్,మండల వైసీ పీ అధ్యక్షులు, దిండి వెంకట్రామిరెడ్డి, జిల్లా వైసీపీ చేనేత విభాగం అధ్యక్షులు వంగర భాను, వైసిపి సీనియర్ నాయకులు పీటా మోహన్,బూత్ కమిటీ అధ్యక్షుడు గాలిమోటు రాజశేఖర్,సీనియర్ నాయకుడు ఈవూరు పాపారావు, దివ్యాంగుల నాయకుడు గుమ్మడి శ్రీనివాసరావు,శీలం శివగంగ తదితరులు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతుల గుర్తింపు కోసం ప్రత్యేక సర్వే

విశాలాంధ్ర - మార్టూరు : సమాజంలో ప్రత్యేక అవసరాలు కలిగిన విభిన్న ప్రతిభావంతులైన పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించి వారిని అభివృద్ధి చేయటం కోసమై మండలంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ ఎం సి హెచ్ వస్రం నాయక్ గురువారం తెలిపారు.మే 13వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఈ సర్వేలో 18 సంవత్సరాల వయస్సులోపు ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను గుర్తించనున్నట్లు ఆయన తెలిపారు.వారిలో బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించి వారికి అవసరమైన ప్రత్యేక సౌకర్యాలను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు 21 రకాలుగా ప్రభుత్వం గుర్తించిందని స్థానిక భవిత కేంద్రాల ద్వారా వారికి అవసరమైన విద్య,కిట్లు, వినికిడి యంత్రాలు,వీల్ చైర్స్, ట్యాబులు ఉచితంగా సమగ్ర శిక్షణ అందిస్తారని నాయక్ తెలిపారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు ఎవరి దృష్టికి వచ్చినా 8247500477 సెల్ నెంబర్‌కు ఫోన్ చేసి వివరాలు తెలియజేయవలసిందిగా ఆయన తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్.జె.డి. కాలనీలో ఇంటింటికీ తిరిగి అధికారులు,సిబ్బంది ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల కోసం సర్వే నిర్వహించారు.కార్యక్రమంలో ఎంఈఓ-2 ప్రేమలత,ఇ.ఇ.ఆర్.టీలు సి.హెచ్ నాగ కుమారి,షేక్ ఆయుష పర్వాన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలలో యోగంధ్ర కార్యక్రమం

విశాలాంధ్ర - జె.పంగులూరు : మండల పరిధిలోని కోటపాడు,కొండమూరు, గ్రామ పంచాయతీలలో యోగాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర గ్రామ సభ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటి నుండి తడి చెత్త,పొడి చెత్త వేరు చేసే విధానం గురించి,పీఎం సూర్య ఘర్,యోగంధ్ర గురించి అవగాహన కల్పించారు.కోటపాడు,కొండమూరులో జరిగిన గ్రామసభలలో గ్రామ సర్పంచ్‌తో పాటు మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి కె.స్వరూపరాణి పాల్గొని యోగ చేయడం వలన కలిగే ప్రయోజనాలను యోగ యొక్క విశిష్టతను ప్రజలకు అవగాహన కల్పించారు.ప్రతి మనిషి యోగ కార్యక్రమంలో పాల్గొనాలని ఇంటి వద్దనే యోగ చేయవచ్చునని యోగ చేయడం వలన ఆరోగ్యం వంతముగా ఉండటమే కాక మానసిక వికాస కలుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శులు,వెలుగు ఏపీఎం జ్యోతి ప్రసాద్,సిబ్బంది,సచివాలయం సిబ్బంది,ఆశ,అంగన్వాడి కార్యకర్తలు,గ్రామస్థులు పాల్గొన్నారు.

ఒక రోజు ముందుగానే పింఛన్లు

విశాలాంధ్ర - పొన్నూరు : రాష్ట్ర ప్రభుత్వ ఉత్త ర్వులు మేరకు ఒక రోజు ముందుగానే ఎన్టీఆర్ భరో సా పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు పొన్నూరు మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్ బాబు గురువారం మీడి యాకు తెలిపారు. జూన్ 1వ తేదీ ఆదివారం సెలవు కావడంతో ఈ నెల 31న లబ్ధిదారులకు సచివాలయ సిబ్బంది ఇంటికి వెళ్లి సామాజిక పింఛన్లు పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. పట్టణ పరిధిలో 5,714 మంది లబ్ధిదారులకు రూ.2.47 కోట్లు నగదు ఇవ్వ నున్నట్లు తెలిపారు. పురపాలక సంఘం పరిధిలోని లబ్ధిదారులు ఈ మార్పును గమనించవలసిందిగా కమిషనర్ తెలిపారు.

యోగా శిక్షణ సద్వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - సంతమాగులూరు : యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా సంతమాగులూరు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన యోగా శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో జ్యోతిర్మయి విజ్ఞప్తి చేశారు. మూడు రోజుల పాటు (మే 29,30,31 తేదీలు) జరగనున్న శిక్షణ తరగతులు గురువారం ప్రారంభమయ్యాయి. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు నిర్మల్ కుమార్ పర్యవేక్షణలో మాస్టర్ ట్రైనర్లు ప్రవీణ్(కామేపల్లి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్), నాగభూషణం (ఏల్చూరు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్) సచివాలయం ఉద్యోగులు, ఉపాధి హామీ పథకం, వెలుగు సిబ్బందికి యోగాపై అవగాహన కల్పించారు. అనంతరం సిబ్బందితో యోగాసనాలు సాధన చేయించారు. ఇక్కడ శిక్షణ పూర్తి చేసుకున్న సిబ్బంది గ్రామాల్లో పర్యటించి, ఇంటింటికీ సర్వే ద్వారా యోగాపై ఆసక్తి ఉన్న వారి వివరాలను రిజిస్టర్ చేస్తారని పేర్కొన్నారు. ఆ విధంగా పేర్లు నమోదు చేసుకున్న వారు జూన్ 2వ తేదీ నుంచి గ్రామ సచివాలయాల వద్ద ప్రతిరోజూ ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు యోగా శిక్షణకు హాజరు కావాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

మహానాడుకు హాజరైన తెలుగు తమ్ముళ్లు

విశాలాంధ్ర - సంతమాగులూరు : కడపలో జరిగిన మహానాడు సభకు సంతమాగులూరు మండలం నుంచి తెలుగు తమ్ముళ్లు హాజరై సందడి చేశారు. గురువారం సంతమాగులూరు నుంచి కడప వెళ్లిన వారిలో ధూపాటి ఏసోబు, మాదాల సుబ్బారావు, కొనికి శ్రీను, గంజి శ్రీను, గాబ్రియేలు, లక్ష్మయ్య మరికొంత మంది పాల్గొన్నారు. ఈసందర్భంగా మహానాడుకు సంబంధించిన కరపత్రాలను వారు స్వీకరించారు. సీఎం చంద్రబాబు, రాష్ట్ర మంత్రులు లోకేష్, గొట్టిపాటి రవికుమార్ తదితరుల ప్రసంగాలకు పసుపు సైన్యంలో నూతనోత్సాహం నింపారని ప్రశంసలు కురిపించారు. సంతమాగులూరు మండలంలో టీడీపీ బలోపేతానికి తమవంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

పేదలకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలి: రమేష్ బాబు

విశాలాంధ్ర-దర్శి : అర్హులైన ప్రతి పేదవారికి ఇళ్ల స్థలం, ఇల్లు మంజూరు చేయాలని సీపీఐ దర్శి నియోజకవర్గ కార్యదర్శి ఎం.రమేష్ బాబు కోరారు. జూన్ 2న సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన గోడ పత్రికలను గురువారం స్థానిక గుజ్జుల సరళాదేవి భవన్ సీపీఐ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ ఎన్నికల హామీల్లో భాగంగా పేదలకు ఇస్తామన్న ఇంటి స్థలాన్ని ఇంటిని ప్రభుత్వమే మంజూరు చేసి నిర్మాణానికి సహకరించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు స్థలాన్ని పేదలకు ఇవ్వాలని ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వమే ఆర్థిక సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నిర్మాణంలో ఉండి ఆగిపోయిన టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు ఇవ్వాలని కోరారు. గతంలో సచివాలయాల ముందు, కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించామని అయినా ఈ ప్రభుత్వానికి చలనం లేదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని లేదంటే పేదలతో పెద్ద ఎత్తున భూ పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కే హనుమంతరావు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్ కరుణానిధి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రామాంజి యాదవ్, సీపీఐ సీనియర్ నాయకులు కల్లూరి పెద్ద ఆంజనేయులు, ఆర్డబ్ల్యూఎస్ జిల్లా కార్యదర్శి సింగరకొండ శ్రీను, దర్శి పట్టణ కార్యదర్శి జూపల్లి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర - నిజాంపట్నం : యోగాతో సంపూర్ణ ఆరోగ్యం ఏర్పడుతుందని జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య అన్నారు. నిజాంపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన యోగాంధ్ర శిక్షణ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి జీవితంలో యోగా భాగం కావాల్సిన అవసరం ఉందన్నారు. శారీరక, మానసిక ఆరోగ్యం యోగాతోనే సాధ్యం అని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతీ దినం యోగా సాధన చేయాలని సూచించారు. అనంతరం యోగ శిక్షకులతో కలసి యోగాసనాలు చేశారు. ఈ కార్యక్రమంలో నిజాంపట్నం పంచాయతీ కార్యదర్శి మోడి శ్రీనివాసరావు, యోగ శిక్షకులు డాక్టర్ రాజ్యలక్ష్మి, భవానీ, అనుదీప్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన దీపికలు గ్రంథాలయాలు

విశాలాంధ్ర - నిజాంపట్నం : విజ్ఞాన దీపికలు గ్రంథాలయాలు అని నిజాంపట్నం శాఖ గ్రంథాలయ అధికారిణి ఎస్.విజయలక్ష్మి అన్నారు. వేసవి శిక్షణ తరగతులలో భాగంగా గురువారం స్థానిక శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విజ్ఞాన సముపార్జనకు గ్రంథాలయాలు ఎంతగానో దోహదపడతాయని చెప్పారు. లక్ష్యసాధనకు ఆయుధం అక్షరాలేనని, అవి గ్రంథాలయాల్లో విజ్ఞాన దీపికలుగా వెలుగొందుతాయని చెప్పారు. విద్యార్థులు వేసవి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకుని మరింత పరిజ్ఞానం పెంపొందించుకోవాలని ఆమె సూచించారు.

రేపు పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : సాధారణంగా పింఛన్ల పంపిణీ ప్రతినెల ఒకటో తేదీన జరుగుతూ వస్తోంది. ఈసారి జూన్ నెల ఒకటో తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే పింఛన్ పంపిణీ చేయనున్నట్లు చీరాల మండల ఎంపీడీఓ పి శివసుబ్రహ్మణ్యం తెలిపారు. జూన్ ఒకటిన ఆదివారం సెలవు దినం కావడంతో ఒకరోజు ముందుగా అంటే మే 31న పింఛన్లు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. మే 31న సచివాలయ సిబ్బంది లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి పింఛన్ డబ్బులు ఇస్తారన్నారు. లబ్ధిదారులు సచివాలయానికి వెళ్లాల్సిన అవసరం లేదనీ, ఒకవేళ మే 31న డబ్బులు తీసుకోలేకపోతే జూన్ రెండున పింఛన్ తీసుకోవచ్చన్నారు. పింఛన్ తీసుకునే లబ్ధిదారులు పింఛన్ల పంపిణీలో మార్పును గమనించాలని కోరారు.

రేషన్ షాప్‌ను జేసీ తనిఖీ

విశాలాంధ్ర-పీసీపల్లి : పీసీపల్లి మండలంలోని మారెళ్ళ రేషన్ షాపు నెంబర్ 04ను జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రేషన్ షాప్‌ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు రేషన్ షాప్ పైకప్పు శిథిలావస్థలో ఉండడంతో వర్షం వస్తే సరుకులు తడిసిపోతాయని వెంటనే మరమ్మత్తులు చేయించుకోవాలని సూచించారు. రేషన్ షాపులు సకాలంలో వినియోగదారులకు రేషన్ బియ్యం ఇతర వస్తువులను పంపిణీ చేయాలని రేషన్ డీలర్లు సమయపాలన పాటించాలని ఎప్పటికప్పుడు సంబంధిత రికార్డులను నమోదు చేయాలని ఆదేశించారు. రికార్డులను ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. జాయింట్ కలెక్టర్ వెంట కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డి తహసిల్దార్ సి హెచ్ ఉష రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

అధిక ధరలకు టిక్కెట్లు, తిరుబండారాలు విక్రయిస్తే చర్యలు

విశాలాంధ్ర - రేపల్లె : పట్టణంలోని సినిమా థియేటర్లలో పారిశుద్ధ్యం నిర్వహణ సక్రమంగా ఉండే విధంగా థియేటర్ యజమానులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని రేపల్లె మండల తాసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు యజమానులను హెచ్చరించారు. గురువారం రేపల్లె పట్టణంలోని బసవేశ్వర, రాజ్యలక్ష్మి పిక్చర్ ప్యాలెస్, కృష్ణ టాకీస్ సినిమా థియేటర్లను రెవెన్యూ సిబ్బందితో కలిసి తాసిల్దార్ తనిఖీ చేశారు. సినిమ టికెట్ల రేట్లు ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం విక్రయించాలని, తినుబండారాలు అధిక రేట్లకు ప్రేక్షకులకు అమ్మరాదని ఆ విధంగా అమ్మిన యెడల చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. థియేటర్లోని మరుగుదొడ్లు శానిటేషన్ వంటి వాటిని పరిశీలించారు. సినిమా థియేటర్లు రెన్యువల్ చేసుకునే సమయంలో పాటించవలసిన నియమ నిబంధనలు తప్పక పాటించాలని, అన్ని డిపార్ట్మెంట్లు వద్దనుండి తీసుకో వలసిన ఎన్‌ఓసి గురించి థియేటర్ల యజమానులకు ఆయన సూచించారు. మండల తాసిల్దారు వెంట ఇన్చార్జి ఆర్ఐ పి.రాంబాబు, వీఆర్ఏలు, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

కేఎస్ఆర్ హ్యాండ్లూమ్స్ తరపున స్టాపర్స్

విశాలాంధ్ర - చీరాల రూరల్ : రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ఎక్కువ ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ వేగంగా వెళ్లే వాహనాల వేగాన్ని నియంత్రించడానికి అవసరమైన 15 స్టాపర్స్‌ను చీరాలలో ఉన్న కెఎస్ఆర్ హ్యాండ్లూమ్స్ యాజమాన్యం అందించింది. వీటిని చీరాల రూరల్ పోలీస్ స్టేషన్‌కు కెఎస్ఆర్ హ్యాండ్లూమ్స్ మేనేజర్ స్వామి ఆధ్వర్యంలో అందించారు. ఈ సందర్భంగా చీరాల డీఎస్పీ మొహమ్మద్ మొయిన్, చీరాల రూరల్ సిఐ పి. శేషగిరిరావు కేఎస్ఆర్ హ్యాండ్లూమ్స్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఏ .చంద్రశేఖర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బౌద్ధ ధర్మం,సంస్కృతి ఆచార్య నాగార్జునుడుతో పునర్జీవం

కలెక్టర్ జె.వెంకట మురళి

యాజలిలో ఆచార్య నాగార్జునుడి విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర - కర్లపాలెం : బౌద్ధ ధర్మం,సంస్కృతి ఆచార్య నాగార్జునుడుతో పునర్జీవం పోసుకుంటూ విరాజిల్లడం అభిలషణీయమని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నా రు. ఆచార్య నాగార్జునుడి జన్మస్థలమైన బాపట్ల జిల్లా కర్ల పాలెం మండలం యాజలి గ్రామంలో ఫోరమ్ ఫర్ బెటర్ బాపట్ల సంస్థ ఏర్పాటు చేసిన ఆచార్య నాగార్జునుడి విగ్రహాన్ని కలెక్టర్ గురువారం ఆవిష్కరించారు. ఆచార్య నాగార్జునుడి శూన్య వాదంతో భారత్ ఐన్ స్టైన్‌గా చరిత్రలో నిలిచిపోయారని కలెక్టర్ తెలిపారు. భారత దేశంలో రెండవ బుద్ధుడుగా ప్రాచుర్యం పొందారని, స్మృహాలేఖ, రత్నావళి వంటి కావ్యాలను రాసిన గొప్ప వ్యక్తిగా అభివర్ణించారు. ప్రపంచ తత్వవేత్తగా ఎదిగి సమాజానికి మార్గ నిర్దేశం చేశారని వివరించారు. నాగార్జునుడు రెండు వేల సంవత్స రాల క్రితం ఈ ప్రాంతంలోనే జన్మించారని చరిత్రను గుర్తు చేశారు. బుద్ధుడు, నాగార్జునుడు నడిచిన భూమిలో పర్యటించడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. నాగార్జునుడి కావ్యాలను శాతవాహన చక్రవర్తి ప్రాచుర్యం లోకి తెచ్చారన్నారు. ఆనాటి సంస్కృతిని, సంప్రదాయాలను ప్రజలు విస్మరించరాదన్నారు. నాగార్జునుడి పేరుతోనే నాగార్జునసాగర్ డ్యాంని కేంద్ర ప్రభుత్వం నిర్మించిందన్నారు. ఆనాటి తవ్వకాలలో నాగార్జునుడి వస్తువులు వెలుగులోకి రావడంతో మ్యూజియం ఏర్పాటైందన్నారు. ఆయన పేరుతోనే ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఆయన గొప్ప చరిత్రకారుడు అని కొనియాడారు. బుద్ధుడి బోధనలను క్షేత్రస్థాయిలోకి తీసుకొని వెళ్ళిన గొప్ప మేధావిగా ఆయన అభివర్ణించారు. బుద్ధుడి బోధనలు సదా ఆచరణీయమన్నారు. ఆయన జన్మించిన గ్రామాల్లోని ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం గ్రామస్తులకు గొప్ప భాగ్యమన్నారు. ఆయనను స్మరించుకోవడం శుభ పరిణామం అని ఆయన అన్నారు. ఫోరమ్ ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఆర్డీవో లవన్న, డిపిఒ ప్రభాకర్ రావు, ఎంపీడీవో ఏ.శ్రీనివాసరావు, తహసిల్దార్ సుందరమ్మ, ఎంఈఓ విజయశ్రీ, కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు, సభ్యులు జీవి గురజాల శ్రీనివాసరావు, కె.నరసింహారావు, కరణం రవీంద్ర, లక్కాకుల వెంకటరావు, కేశవులు, సూరి బాబు, గ్రామ సర్పంచ్ నాదెండ్ల భాను ప్రసాద్, ఉపసర్పంచ్ ఇక్కుర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.